

యోగా చేస్తే జగన్ కు మానసిక బాధ తగ్గుతుంది

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



మినాబ్ స్కూల్‌పై దాడి.. కేసు క్లోజ్ చేసిన ఇరాన్.. ఏడేళ్ల చిన్నారి ఒక్కడే మిస్సింగ్

ప్రచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 61 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, మంగళవారం 28-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్'



- విశాఖ ఎయిర్ పోర్ట్ లో మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం
- విశాఖపట్నం చేరుకున్న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్
- విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికిన టీడీపీ నేతలు, కార్యకర్తలు
- 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్' అంటూ ప్లకార్డులతో స్వాగతించిన యువత

ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొననున్న లోకేష్ గూగుల్ ప్రతినిధులతో సమావేశం కానున్న ఐటీ - మిగతా 2 లో

# చంద్రబాబుపై పాత జోకులు

- కమెడియన్ షోలో రచ్చ.. స్టేజ్‌పైనే క్షమాపణ
- బెంగళూరులో హైదరాబాద్ కమెడియన్ శరత్ ఉదయ్ షోలో గందరగోళం
- సీఎం చంద్రబాబుపై రెండేళ్ల క్రితం చేసిన జోకులపై టీడీపీ మద్దతుదారుల అభ్యంతరం
- వేదికపైనే కమెడియన్‌తో బలవంతంగా క్షమాపణ చెప్పించిన నిరసనకారులు
- ఇలాంటి చర్యలను ప్రోత్సహించబోమన్న ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు
- కళాకారులు హద్దులు మీరితే ప్రజాగ్రహం తప్పదని హెచ్చరిక


2లో

హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్టాండప్ కమెడియన్ శరత్ ఉదయ్ ప్రదర్శనకు బెంగళూరులో అంతరాయం ఎదురైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై

## చేసేదేమీ లేక 'గూగుల్' క్రెడిట్ చోరీకి యత్నిస్తున్నారు



- విశాఖకు గూగుల్ రావడం వెనుక లోకేష్ కృషి ఉందన్న అనురాధ
- గూగుల్ ప్రాజెక్టును వైసీపీ అడ్డుకోవాలని చూసిందని ఆరోపణ
- ఇప్పుడు క్రెడిట్ దొంగిలించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని ఆగ్రహం
- వాళ్లు గంజాయి తెస్తే, తాము గూగుల్ తెచ్చామన్న అనురాధ
- మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌పై ప్రశ్నల వర్షం

విశాఖపట్నంకు ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గూగుల్ ఏఐ హబ్ రావడం వెనుక ఐటీ శాఖ మంత్రి - మిగతా 2 లో

## ఇరాన్ క్షిపణి దాడులు

యూఏఈకి ఐరన్ డోమ్ వ్యవస్థను పంపించిన ఇజ్రాయెల్



- ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులను అడ్డుకోవడానికి సాయం కోరిన యూఏఈ
- ఐరన్ డోమ్ వ్యవస్థతో పాటు ఆపరేట్ చేసేందుకు సైన్యాన్ని పంపిన ఇజ్రాయెల్
- ఇజ్రాయెల్ ప్రధానికి యూఏఈ అధ్యక్షుడు ఫోన్

ఇరాన్‌తో యుద్ధం జరుగుతున్న తరుణంలో, ఇజ్రాయెల్ తన ప్రధాన రక్షణ వ్యవస్థ ఐరన్ డోమ్ వ్యవస్థను - మిగతా 2 లో

## నేను రేపిస్టును కాదు

'మీరు భయంకరమైన వాళ్లు'.. రిపోర్టర్‌పై ట్రంప్ ఫైర్!



- వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్‌పై దాడికి యత్నించిన వ్యక్తి ఉదంతం
- దాడికి పాల్పడిన వ్యక్తి మేనిఫెస్టోను చదివిన రిపోర్టర్‌పై ట్రంప్ ఫైర్
- 'మీరు భయంకరమైన వ్యక్తులు' అంటూ జర్నలిస్టులపై తీవ్ర ఆగ్రహం
- తాను రేపిస్ట్‌ను, పీడోఫైల్‌ను కాదంటూ వివరణ ఇచ్చిన ట్రంప్
- అమెరికాలో హింసకు డెమొక్రాట్ల ద్వేషపూరిత ప్రసంగాలే కారణమని ఆరోపణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మీడియాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ - మిగతా 2 లో

## 'మే4 తర్వాత ప్రమాణస్వీకారానికి

# మళ్లీ వస్తా'

- బెంగాల్ లో బీజేపీ విజయంపై మోదీ ధీమా!
- బారక్‌పూర్ లో మోదీ ఎన్నికల ప్రచారం
- బెంగాల్‌తో తనది ఆధ్యాత్మిక అనుబంధమని వెల్లడి


2లో

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. తాను మే 4 తర్వాత బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొనేందుకు మళ్లీ రాష్ట్రానికి వస్తానని ఆయన అన్నారు. బంగాల్ రెండో దశ ఎన్నికల పోలింగ్ కు ముందు బారక్‌పూర్ లో నిర్వహించిన విజయ్ సంకల్ప్ ర్యాలీలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రంతో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 'బంగాల్ తో నాకున్న



## దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత

- అకోలాలో 46.9 డిగ్రీలు నమోదు
- నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు
- దేశంలోని అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని సూచన

మహారాష్ట్రలోని అకోలా జిల్లాలో దేశంలోనే అత్యధికంగా 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్, విదర్భలోని పలు ప్రాంతాల్లో తీవ్రమైన వేడిగాలులు వీచాయి. ఈ సంవత్సరం మార్చి నెల నుంచే ఎండలు మండిపోతున్నాయి. ఈ ఏప్రిల్ నెలలో ఉష్ణోగ్రతలు దాదాపు అన్ని ప్రాంతాల్లో 43 డిగ్రీలు దాటాయి. దీనితో ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఈ వారం మొత్తం దేశంలోని అనేక ప్రాంతాల్లో రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని నాగ్‌పూర్‌లోని వాతావరణ శాఖ తెలిపింది. ఈ సంవత్సరం గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 నుంచి 46 డిగ్రీల వరకు చేరుకోవచ్చని, కొన్ని ప్రాంతాల్లో 47 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. - మిగతా 2 లో

## విజయ్ ఎన్నికల అఫిడవిట్‌పై విచారణకు నో

పిటిషన్‌ను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు

- నటుడు విజయ్ ఎన్నికల అఫిడవిట్‌పై విచారణ కోరిన పిటిషన్‌ను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు
- ఆర్థిక వివరాలు తప్పుగా చూపారని, కొన్ని అంశాలు దాచిపెట్టారని పిటిషనర్ ఆరోపణ
- కోట్ల రూపాయల రుణాలు ఇస్తూ, తనకు అప్పులు లేవని ప్రకటించడంపై పిటిషన్‌లో అభ్యంతరం
- విజయ్‌పై దాఖలైన ఇలాంటి మరో పిటిషన్ హైకోర్టులో ఇంకా విచారణ దశలోనే ఉన్న వైనం



నటుడు, 'తమిళగ వెట్రి కళగం' పార్టీ చీఫ్ విజయ్‌కు మద్రాస్ హైకోర్టులో ఊరట లభించింది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం ఆయన దాఖలు చేసిన నామినేషన్ అఫిడవిట్‌లోని ఆర్థిక వివరాలపై విచారణ జరపాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. వివరాల్లోకి వెళితే - మిగతా 2 లో

## ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అన్న కేటీఆర్



- కాంగ్రెస్, బీజేపీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పిస్తాం: కేటీఆర్
- పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణను అగ్రభాగన నిలపెట్టారని ఉద్ఘాటన
- ప్రజలు ఇచ్చిన పాత్రను బీఆర్ఎస్ సమర్థవంతంగా పోషిస్తోందని వ్యాఖ్యలు

కాంగ్రెస్, బీజేపీ పాలన నుంచి తెలంగాణకు విముక్తి కల్పించి మళ్లీ బీఆర్ఎస్‌ను పట్టాలెక్కించేందుకు పోరాటం చేస్తామని - మిగతా 2 లో

# బీఆర్ఎస్‌పై సీఎం సంచలన కామెంట్స్

- 'శవానికి అలంకరణ చేసినా ప్రాణం రాదు'
- ఎన్నికల్లో 'గుండు సున్నా' ఇచ్చి బుద్ధి చెప్పారని గుర్తు చేశా
- "ఒకే చెరువు నుంచి వచ్చిన నీరు రంగు, రుచి మారదు" అంటూ, కుటుంబ పంచాయతీలతో
- కవిత కొత్త పార్టీ ప్రకటన, కుటుంబంలో నెలకొన్న అంతర్గత విభేదాల గురించి రేవంత్ రెడ్డి


2లో

తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో నిర్వహించిన 'చిట్ చాట్' రాజకీయ వర్గాల్లో పెను సంచలనం రేపింది. రాష్ట్రంలో కొత్తగా ఆవిర్భవిస్తున్న రాజకీయ పార్టీలు, బీఆర్ఎస్ భవిష్యత్తు, కాళేశ్వరం ప్రాజెక్టుపై కోర్టు తీర్పు వంటి అంశాలపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రాజకీయాల్లో ప్రతి పనికి ఒక ఉద్దేశం

## పిల్లలపై ఒట్టేసి చెప్పు

కవితకు తీన్మార్ మల్లన్న బహిరంగ సవాల్



- కవిత కొత్త పార్టీ ఏర్పాటు వెనుక సీఎం రేవంత్ హస్తం ఉందంటున్న మల్లన్న
- బీఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకే ఈ ఎత్తుగడ అని ఆరోపణ
- రేవంత్ కేబినెట్‌లో మంత్రి పదవి కోసం కవిత ప్రయత్నించారని వ్యాఖ్య

ఈ విషయం తెలిసే కేసీఆర్ ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని వెల్లడికవిత చదివేది రేవంత్ స్క్రిప్ట్ అని, - మిగతా 2 లో

అఖండ భూమి

మంగళవారం 28-04-2026

# 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్'

మొదటిపేజీ తరువాయి – శాఖామంత్రి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం విశాఖపట్నం చేరుకున్నారు. నగర పర్యటన నిమిత్తం విమానాశ్రయానికి వచ్చిన ఆయనకు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రతిఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. టీడీపీ నేత చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో యువత వినూత్నంగా మంత్రికి స్వాగతం పలికింది. 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్ (వైజాగ్)' అంటూ ప్లకార్డులు ప్రదర్శించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. నగర పర్యటనలో భాగంగా మంత్రి లోకేష్ పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో జరగనున్న ఏయూ శతాబ్ది ఉత్సవాలకు ఆయన హాజరవుతారు. ఈ వేడుకలకు ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు ప్రముఖులు విచ్చేస్తున్నారు. వారికి సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి లోకేష్ స్వాగతం పలుకుతారు. అనంతరం, ఈ రోజు రాత్రి నోవాటెల్ హోటల్‌లో గూగుల్ ప్రతినిధుల గౌరవార్థం ఏర్పాటు చేసిన తేనీటి విందులో మంత్రి లోకేష్ పాల్గొంటారు. ఐటీ శాఖామంత్రిగా ఆయన గూగుల్ ప్రతినిధులతో భేటీ కానుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. రేపు (ఏప్రిల్ 28) విశాఖలో గూగుల్ డేటా సెంటర్ కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, విశాఖ నగరంలో కోలాహలం మిన్నంటుతోంది.

# ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అన్న కేటీఆర్

మొదటిపేజీ తరువాయి – బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అడుగడుగునా పోరాటాలు చేస్తూ ఢిల్లీ మెడలు వంచిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆయన పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పదేళ్ల పాలనలో కేసీఆర్ తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టారని అన్నారు. 14 సంవత్సరాల పాటు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం చేశారని, ఆ తర్వాత పదేళ్లు మంచి పాలన అందించారని అన్నారు. దశాబ్దాలుగా దగాపడ్డ తెలంగాణ కోసం అన్ని పదవులు వదులుకొని, 25 సంవత్సరాల క్రితం ఇదే రోజు జలదృశ్యంలో కేసీఆర్ పార్టీని స్థాపించారని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఉద్యమించి, తెలంగాణ ప్రజలను, జాతిని ఐక్యం చేసి ఢిల్లీ మెడలు వంచారని అన్నారు. తెలంగాణను సాధించాక ప్రజలు అధికారం ఇస్తే, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన పెట్టిన నాయకుడు కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం ఈ రెండున్నరేళ్ళుగా ఈ దుర్మార్గపు పాలనలో అణచివేతలకు గురవుతున్న ప్రజలకు బీఆర్ఎస్ గొంతుకై నిలుస్తోందని అన్నారు. ఉద్యమ పార్టీగా, 10 ఏళ్లు అధికార పార్టీగా, రెండున్నరేళ్లు ప్రతిపక్ష పార్టీగా ప్రజలు ఇచ్చిన ప్రతి పాత్రను బీఆర్ఎస్ సమర్థవంతంగా పోషిస్తోందని అన్నారు.ం

# దేశంలోనే అత్యధిక ఉష్ణోగ్రత

మొదటిపేజీ తరువాయి – ఆదివారం దేశంలోనే అత్యధికంగా అకోలాలో 46.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది. అమరావతి (మహారాష్ట్ర)లో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వెల్లడించింది. వాతావరణ శాఖ డేటా ప్రకారం, వార్ధాలో 46.4 డిగ్రీలు, యవత్మాల్‌లో 46 డిగ్రీలు, నాగ్‌పూర్‌లో 45.4 డిగ్రీలు, చంద్రాపూర్‌లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విదర్భ ప్రాంతంలో తీవ్రమైన వడగాలులు వీచాయని తెలిపింది. ఈ ప్రాంతంలో మంగళవారం వరకు ఈ వడగాలుల ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయాల్లో బయటకు రాకూడదని అధికారులు సూచించారు.

# విజయ్ ఎన్నికల అఫిడవిట్‌పై విచారణకు నో

మొదటిపేజీ తరువాయి – చెన్నైకి చెందిన ఎంపీ వెంకటేశ్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న విజయ్ తన ఫారం 26 అఫిడవిట్‌లో ఆర్థిక వివరాలను తప్పుగా చూపారని, కొన్ని కీలక విషయాలను దాచిపెట్టారని పిటిషనర్ ఆరోపించారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులకు, అనుబంధ సంస్థలకు కోట్ల రూపాయల విలువైన రుణాలు ఇచ్చినట్లు చూపిన విజయ్, అదే సమయంలో తనకు ఎలాంటి అప్పులు లేవని ప్రకటించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తన భార్యకు రూ.12 కోట్లకు పైగా రుణం ఇచ్చినట్లు పేర్కొనడం వంటి లావాదేవీలు అనుమానాస్పదంగా ఉన్నాయని తెలిపారు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 సెక్షన్ 33ఏ ప్రకారం అభ్యర్థులు పూర్తి, పారదర్శకమైన సమాచారం ఇవ్వాలని, కానీ విజయ్ సమర్పించిన వివరాలు ఓటరుకు సమాచారం తెలుసుకునే హక్కును కాలరాసేలా ఉన్నాయని పిటిషనర్ వాదించారు. ఈ వ్యవహారంపై ఆదాయపు పన్ను శాఖ, కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఎన్నికల సంఘంతో ప్రాథమిక విచారణ జరిపించాలని కోరారు. అయితే, ఈ పిటిషన్‌ను విచారించిన ప్రధాన న్యాయమూర్తి సంజయ్ వి. గంగాపూర్వాలా ధర్మాధికారి, జస్టిస్ అరుళ్ మురుగన్‌తో కూడిన ధర్మాసనం, పిటిషన్‌ను విచారణకు స్వీకరించకుండానే కొట్టివేసింది. ఎలాంటి విచారణకు ఆదేశించకుండానే పిటిషన్‌ను తిరస్కరించింది. కాగా, విజయ్ ఎన్నికల అఫిడవిట్‌లోని అవకతవకలపై దాఖలైన మరో పిటిషన్ ఇప్పటికే హైకోర్టులో విచారణలో ఉంది. ఆ కేసులో రూ.100 కోట్లకు పైగా వివరాలు వెల్లడించలేదని ఆరోపణలు రావడంతో కోర్టు ఈ నెల 20న కేంద్ర ఎన్నికల సంఘం, ఆదాయపు పన్ను శాఖకు నోటీసులు జారీ చేయడం గమనార్హం. విజయ్ 2024లో 'తమిళగ వెట్రి కళగం' పార్టీని స్థాపించి, 2026 ఎన్నికల్లో పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే.

# పిల్లలపై ఒట్టేసి చెప్పు

మొదటిపేజీ తరువాయి – ఫండింగ్ కూడా ఆయనదేనని మల్లన్న వ్యాఖ్య కల్వకుంట్ల కవిత కొత్తగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ రాష్ట్ర సేన' (టీఆర్ఎస్) పార్టీపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన ఆరోపణలు చేశారు. ఈ పార్టీ ఏర్పాటు వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందని, బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా ఖతం చేయడమే లక్ష్యంగా ఈ రాజకీయ వ్యూహం పన్నారని వ్యాఖ్యానించారు. కవిత మాట్లాడే ప్రతి మాట వెనుక రేవంత్ రెడ్డి రాసిన స్క్రిప్ట్ ఉందని, ఆమె పార్టీ కార్యక్రమాలకు అవసరమైన నిధులను కూడా ఆయనే సమకూరుస్తున్నారని మల్లన్న ఆరోపించారు. ఈ సందర్భంగా కవితకు మల్లన్న నేరుగా సవాల్ విసిరారు. "మొన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, వివేక్‌లతో పాటు నాలుగో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాల్సింది మీరే కదా? ఈ విషయం నిజమో? కాదో? మీ పిల్లలపై ఒట్టేసి చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరి మంత్రి పదవి పొందేందుకు కవిత ప్రయత్నించారని, ఈ విషయం కేసీఆర్, కేటీఆర్‌లకు తెలియడంతోనే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని మల్లన్న వివరించారు. ఇప్పుడు దానిని 'ఆత్మగౌరవ పోరాటం'గా చిత్రీకరించడం హాస్యాస్పదమని విమర్శించారు. "బీఆర్ఎస్ పార్టీని మోసం చేసి మీరు కాంగ్రెస్‌తో చేతులు కలిపారు. మంత్రిగా మారటానికి వేసిన కుట్ర విఫలమైంది. ఇప్పుడు తెలంగాణ వాదం పేరుతో డ్రామాలు ఎందుకు? ఏఐసీసీలోని ఓ కీలక నేతతో మీరు టచ్‌లో ఉన్న మాట వాస్తవం కాదా?" అని మల్లన్న ప్రశ్నించారు. కేసీఆర్‌ను 'మర మనిషి' అంటూ కవిత చేసిన విమర్శలను ప్రస్తావిస్తూ, ఆయన వదిలేసిన తెలంగాణ ఆత్మను కాపాడతామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం తీన్మార్ మల్లన్న చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. బీఆర్ఎస్‌ను దెబ్బతీసేందుకు కాంగ్రెస్, కవిత కలిసి ఈ నాటకం ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలు, సవాళ్లపై కవిత, ఆమె కొత్త పార్టీ నేతలు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# ఇరాన్ క్షిపణి దాడులు



మొదటిసారి విదేశాలకు పంపించింది. ఐరన్ డోమ్ వ్యవస్థతో పాటు సైనిక సిబ్బందిని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)కి పంపించింది. యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు, ఇతర ఆస్తులపై ఇరాన్ దాడులు చేస్తోంది. ఇందులో భాగంగా యూఏఈపై నిరంతర క్షిపణి, డ్రోన్ దాడులు చేస్తోంది. ఇరాన్ దాడులను యూఏఈ తన ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలతో అడ్డుకుంది. కానీ కొన్ని ఇరాన్ ఆయుధాలు కీలక మౌలిక వసతులపై దాడులు చేయడంతో యూఏఈ మిత్ర దేశాల సాయం కోరింది. దీనితో ఇజ్రాయెల్ తన ఐరన్ డోమ్ వ్యవస్థను యూఏఈకి పంపించింది. దానిని ఆపరేట్ చేసి రాకెట్లు, డ్రోన్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తమ దళాలను కూడా పంపించింది. ఇరాన్ దాడులు పెరగడంతో యూఏఈ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూకు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఐరన్ డోమ్ వ్యవస్థను యూఏఈకి తరలించాలని ఆదేశాలు వెళ్లాయి. దీనితో ఇరాన్‌కు ప్రధాన టార్గెట్‌గా మారిన అబుదాబికి భారీ ఊరట లభించింది. దీనితో ఇరాన్ క్షిపణి, డ్రోన్ దాడులను యూఏఈ ఈ ఐరన్ డోమ్ సహాయంతో అడ్డుకుంటోంది.

# చంద్రబాబుపై పాత జోకులు

మొదటిపేజీ తరువాయి – దాదాపు రెండేళ్ల క్రితం చేసిన కొన్ని వ్యంగ్యాస్త్రాలకు నిరసనగా, టీడీపీ మద్దతుదారులుగా భావిస్తున్న కొందరు వ్యక్తులు శనివారం ఆయన షోను అడ్డుకున్నారు. బెంగళూరులోని కోరమంగళలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. శరత్ ఉదయ్ తన ప్రదర్శన ప్రారంభించిన కొద్దిసేపటికే ఈ గందరగోళం మొదలైంది. ప్రేక్షకుల్లో నుంచి ఒక వ్యక్తి వేదిక వద్దకు వచ్చి తాను ఆయన అభిమానినని చెబుతూనే చంద్రబాబుపై గతంలో చేసిన వ్యాఖ్యల పట్ల అభ్యంతరం వ్యక్తం చేశాడు. వెంటనే మరికొందరు అతడితో జతకలిశారు. ఆ బృందం శరత్ ఉదయ్‌పై దూషణలకు దిగడమే కాకుండా, దాడి చేస్తామని బెదిరించినట్లు తెలిసింది. ముఖ్యంగా 2003లో చంద్రబాబుపై నక్సలైట్లు జరిపిన హత్యాయత్నం గురించి చేసిన వ్యాఖ్యలను వారు ప్రస్తావిస్తూ భవిష్యత్తులో ఇలాంటి జోకులు వేయవద్దని తీవ్రంగా హెచ్చరించారు. టీడీపీ నేతల గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడవద్దని, పార్టీ నేతలకు అనుకూలంగా నినాదాలు చేయాలని వారు బలవంతం చేయబోగా శరత్ ఉదయ్ నిరాకరించారు. తన కామెడీలో కేవలం టీడీపీ మాత్రమే కాకుండా, ఇతర ప్రతిపక్ష పార్టీల ప్రస్తావన కూడా ఉంటుందని ఆయన వారికి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అయితే, వారు వేదికపైనే శరత్ ఉదయ్‌తో బలవంతంగా క్షమాపణ చెప్పించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునేలోపే ఆ బృందం అక్కడి నుంచి వెళ్లిపోయింది.

### ఘటనను ఖండించిన టీడీపీ.. హెచ్చరిక

ఈ ఘటనపై ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా స్పందించారు. ఇలాంటి నిరసనలను, దాడులను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని, భావప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకంగా జరిగే ఏ చర్యనూ సమర్థించబోమని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఇదే సమయంలో స్టాండప్ కమెడియన్లు, కళాకారులు, రాజకీయ విశ్లేషకులకు ఆయన ఓ హెచ్చరిక జారీ చేశారు. సున్నితమైన అంశాలపై వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో హద్దులు దాటితే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. "ప్రముఖులపై వివాదాస్పద లేదా అసభ్యకర వ్యాఖ్యలు చేయడం ద్వారా తక్షణమే గుర్తింపు పొందవచ్చని కొందరు అనుకుంటున్నారు. కానీ అది పూర్తిగా తప్పు" అని పల్లా వ్యాఖ్యానించారు.

గతంలో రాష్ట్రంలోని అధికార కూటమి నాయకులపై వ్యాఖ్యలు చేసినందుకు స్టాండప్ కమెడియన్లు అనుదీప్ కటికల, రఫీక్ మహమ్మద్‌లను ఏపీ పోలీసులు వేర్వేరు కేసుల్లో అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# నేను రేపిస్టును కాదు

మొదటిపేజీ తరువాయి – అసోసియేషన్ డిన్నర్‌పై దాడికి యత్నించిన వ్యక్తి మేనిఫెస్టోలోని అంశాలను ప్రస్తావించిన ఓ మహిళా రిపోర్టర్‌పై ఆయన విరుచుకుపడ్డారు. జర్నలిస్టులను భయంకరమైన వ్యక్తులు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం రాత్రి ట్రంప్ హాజరైన వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ డిన్నర్ వేదిక వద్ద కాలిఫోర్నియాకు చెందిన కోల్ థామస్ అలెన్ (31) అనే వ్యక్తి భద్రతను ఛేదించుకుని లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించాడు. పలు తుపాకులు, కత్తులతో వచ్చిన అతను, ఈవెంట్ జరుగుతున్న బాల్‌రూమ్‌కు కొద్ది మీటర్ల దూరంలోనే కాల్పులకు తెగబడ్డాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై ఆదివారం సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మొదట సంయమనంతోనే మాట్లాడారు. అయితే, రిపోర్టర్ నోరా ఓ'డొన్నెల్.. దాడి చేసిన వ్యక్తి మేనిఫెస్టోలోని ఒక వాక్యాన్ని చదివి వినిపించారు. "ఒక పీడోఫైల్, రేపిస్ట్, దేశద్రోహి చేసే నేరాలతో నా చేతులు మురికి కావడం ఇకపై నాకు ఇష్టం లేదు" అని అలెన్ తన మేనిఫెస్టోలో రాసినట్టు ఆమె పేర్కొన్నారు. ఆ వాక్యం వినగానే ట్రంప్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. "మీరు ఆ వాక్యం చదువుతారని నాకు తెలుసు. ఎందుకంటే మీరు భయంకరమైన వ్యక్తులు" అని మండిపడ్డారు. "అవును, అతను అలా రాశాడు. కానీ నేను రేపిస్ట్‌ను కాదు. నేను ఎవరినీ రేప్ చేయలేదు. నేను పీడోఫైల్‌ను కూడా కాదు" అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిపోర్టర్ మధ్యలో కల్పించుకోబోయినా ఆయన ఆగలేదు. "ఒక అనారోగ్యంతో ఉన్న వ్యక్తి రాసిన చెత్తను మీరు చదివి వినిపిస్తారా? నాతో ఏమాత్రం సంబంధం లేని విషయాలతో నన్ను ముడిపెట్టారు. ఈ విషయంలో నేను పూర్తిగా నిర్దోషిగా తేలాను. ఇలాంటివి చదవడానికి మీకు సిగ్గుండాలి" అని ట్రంప్ నిప్పులు చెరిగారు. దాడి చేసిన వ్యక్తి రాడికల్ భావజాలం ఉన్నవాడని, ఒకప్పుడు యాంటీ-క్రిస్టియన్‌గా మారాడని, అతను మానసికంగా బలహీనుడని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికాలో రాజకీయ హింసకు డెమొక్రటిక్ నేతల ద్వేషపూరిత ప్రసంగాలే కారణమని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు.

# చేసేదేమీ లేక 'గూగుల్' క్రెడిట్ చోరీకి యత్నిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి – నారా లోకేష్ అవిరళ కృషి ఉందని, అయితే ఇప్పుడు ఆ క్రెడిట్‌ను దొంగిలించేందుకు వైసీపీ నీచంగా ప్రయత్నిస్తోందని ఏపీ శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒకప్పుడు గూగుల్ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కోర్టుల్లో పిటిషన్లు వేసి, వ్యతిరేకించిన వారే నేడు సిగ్గులేకుండా క్రెడిట్ కోసం పాకులాడుతున్నారని, 'క్రెడిట్ చోరీ' వైసీపీ సిద్ధాంతమని ఆమె విరుచుకుపడ్డారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ, "ఉత్తరాంధ్రను ఆర్థికంగా, సాంకేతికంగా అగ్రగామిగా నిలపాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం. 2014లోనే విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మార్చేందుకు ఆయన పునాదులు వేశారు. ఆయన కృషితో ఎన్నో అంతర్జాతీయ సంస్థలు తరలివచ్చి, వేలాది మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయి. కానీ, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర అభివృద్ధి పూర్తిగా స్తంభించింది. ప్రశాంతమైన విశాఖ నగరాన్ని గంజాయి, భూకబ్జాలు, కిడ్నాపులు, లిక్కర్ మాఫియాలకు అడ్డాగా మార్చారు. ప్రజలు భయంతో బతికే దుస్థితి కల్పించారు. ఐదేళ్ల పాటు విశాఖను సర్వనాశనం చేశారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.

### యువనేత కృషితోనే గూగుల్ సాకారం

"2024లో చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయ్యాక 'విజన్ 2047'లో భాగంగా విశాఖను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే పనికి శ్రీకారం చుట్టారు. ఐటీ మంత్రి నారా లోకేష్, పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపి, గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. కేవలం ఒప్పందాలకే పరిమితం కాకుండా, 610 ఎకరాల భూమి కేటాయించి, శంకుస్థాపనకు సిద్ధం చేయడం 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు నిదర్శనం. ఈ ప్రాజెక్టుతో విశాఖ 1 గిగావాట్ డేటా హబ్‌గా, ప్రపంచానికి డేటా సేవలు అందించే కేంద్రంగా మారనుంది. ఏఐ, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి ఆధునిక రంగాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా 1.80 లక్షల ఉద్యోగాలు రానున్నాయి" అని అనురాధ వివరించారు.

### అప్పుడు అడ్డుకొని, ఇప్పుడు క్రెడిట్ అడుగుతారా?

గూగుల్ ప్రాజెక్టును ఆపేందుకు గతంలో వైసీపీ విశ్వప్రయత్నాలు చేసిందని అనురాధ ఆరోపించారు. "భూసేకరణను అడ్డుకోవాలని, రాయితీలు ఇవ్వొద్దని కోర్టుల్లో కేసులు వేశారు. విశాఖలో వచ్చేది గూగుల్ కాదని, అదొక గిడ్డంగి అని తక్కువ చేసి మాట్లాడారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతని, రాయితీలు ఇవ్వడంలో తప్పేంటని కోర్టు కూడా వైసీపీ నేతలకు మొట్టికాయలు వేసింది. అన్ని అడ్డంకులు దాటుకొని వస్తున్న ఈ ప్రాజెక్టు క్రెడిట్ ఇప్పుడు వాళ్లెలా తీసుకుంటారు?" అని ఆమె నిలదీశారు.

### గుడివాడ అమర్‌నాథ్‌కు సూటి ప్రశ్నలు

మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను ఉద్దేశిస్తూ అనురాధ పలు ప్రశ్నలు సంధించారు. "అమర్‌నాథ్, మీ ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమనైనా తెచ్చారా? చంద్రబాబు తెచ్చిన వాటిని తరిమికొట్టిన మాట వాస్తవం కాదా? విశాఖను గంజాయి అడ్డాగా మార్చలేదా? మీ నాయకుడి విలాసాల కోసం రూ.600 కోట్లతో రుషికొండను బోడిగుండు చేసి ప్యాలెస్ కట్టలేదా? 22ఏ భూములను కబ్జా చేసి ఉత్తరాంధ్రను దోచుకోలేదా? భూ వివాదంలో మీ ఎంపీ కుటుంబాన్నే కిడ్నాప్ చేసిన ఘటన మర్చిపోయారా?" అని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం నారా లోకేష్ 5 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో పనిచేస్తున్నారని, ఈ అభివృద్ధి యాత్రను ఇక ఎవరూ ఆపలేరని ఆమె స్పష్టం చేశారు.

# 'మే4 తర్వాత ప్రమాణస్వీకారానికి మళ్లీ వస్తా'

మొదటిపేజీ తరువాయి – అనుబంధం ఒక శక్తి ఆరాధన లాంటిది. ఇది నా వ్యక్తిగత ఆధ్యాత్మిక ప్రయాణానికి శక్తి కేంద్రంగా నిలిచింది. బంగాల్ కు చెందిన గొప్ప వ్యక్తులు, ప్రజల అపార ప్రేమే నాకు స్ఫూర్తి. ఈ గడ్డపై నేను పొందిన అనుభవాలను నాకు లభించిన గొప్ప ఆశీర్వాదంగా భావిస్తున్నాను' అని మోదీ పేర్కొన్నారు.

### ఇదే చివరి సభ!

ప్రస్తుత బంగాల్ ఎన్నికల ప్రచారంలో ఇదే తన చివరి బహిరంగ సభ అని మోదీ అన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు బీజేపీకి అనుకూలంగా వస్తాయనే విశ్వాసం తనకుందన్నారు. "ఈ ఎన్నికల్లో ఇదే నా చివరి ర్యాలీ. బంగాల్ లో నేను ఎక్కడికి వెళ్లినా, అక్కడి ప్రజల మనోభావాలను నేను గమనించారు. మే4న ఫలితాలు వచ్చిన తర్వాత, బీజేపీ ప్రభుత్వ ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరయ్యేందుకు నేను తిరిగి వస్తాననే నమ్మకంతో వెళ్తున్నాను" అని మోదీ తెలిపారు.

### అంగ, వంగ, కళింగ అభివృద్ధి చెందాలి!

బారక్‌పుర్ లో మోదీ మాట్లాడుతూ, బంగాల్? ఎన్నికలు కేవలం ఆ రాష్ట్రానికే కాకుండా మొత్తం తూర్పు భారతదేశ భవిష్యత్తుకే కీలకమని అన్నారు. భారత భాగ్యోదయం, పూర్వోదయం (తూర్పు భారత్ అభివృద్ధి) లేకుండా అసంపూర్ణమని మోదీ వ్యాఖ్యానించారు. భారతదేశంలో గతంలో అత్యంత సుభిక్షంగా అంగ (బిహార్), వంగ (బంగాల్), కళింగ (ఒడిశా) అనే మూడు బలమైన స్తంభాలు ఉండేవని మోదీ గుర్తు చేశారు. ఈ మూడు ప్రాంతాలు బలహీనపడడం వల్లే దేశ సామర్థ్యం దెబ్బతిందని, ఇప్పుడు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే ఈ మూడు ప్రాంతాల అభివృద్ధి ఎంతో అవసరమని ఆయన అన్నారు. "గతంలో బిహార్?లో కమలం వికసించింది. ఒడిశాలోనూ కమలం విజయం సాధించింది. ఇప్ప్పుడ బంగాల్ వంతు వచ్చింది. ఇక్కడి వాతావరణం చూస్తుంటే బంగాల్ లో కూడా కమలం వికసించడం ఖాయమని అనిపిస్తోంది. అంగ-వంగ-కళింగ అనే త్రిశక్తి నమ్మకం ఇప్పుడు బీజేపీపైనే ఉంది" అని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

### వందేమాతరమే మంత్రం కావాలి!

"1857 ప్రథమ స్వాంత్ర్య సంగ్రామంలో బారక్‌పుర్ కీలక పాత్ర పోషించింది. అదే నేల ఇప్పుడు బంగాల్ లో మార్పునకు బాటలు వేస్తోంది. ప్రస్తుతం బంగాల్ అంతటా ఒకటే నినాదం వినిపిస్తోంది. అదే 'మార్పు కావాలి, బీజేపీ ప్రభుత్వం రావాలి'" అని మోదీ అన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో వందేమాతరం ఒక మార్గదర్శక శక్తిగా నిలిచిందని, 21వ శతాబ్దంలో బంగాల్ అభివృద్ధికి, పునర్నిర్మాణానికి అది ఒక మంత్రంగా పనిచేయాలని మోదీ పేర్కొన్నారు. బంగాల్ ప్రజలకు పురోభివృద్ధి, ఉపాధి అవకాశాలు, మెరుగైన భద్రత కల్పిస్తామని ఈ సందర్భంగా మోదీ హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని సుభిక్షమైన, సంతోషకరమైన భూమిగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 'బీజేపీ ప్రభుత్వంలో ఎవరూ ఇబ్బందిపడరు. వ్యక్తులు ఏ కులానికి లేదా వర్గానికి చెందినవారనేది ముఖ్యం కాదు. అయితే బంగ్లాదేశ్ చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. మతువా సామాజిక వర్గం వారికి పౌరసత్వం మంజూరు చేస్తామని' మోదీ హామీ ఇచ్చారు.

### ఆ సందేశాలను ఎంతో గౌరవిస్తా!

ఈ సందర్భంగా, ప్రచార కార్యక్రమాల్లో ప్రజల నుంచి తనకు అందిన సందేశాలు, కానుకల గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వాటిని తాను ఎంతో గౌరవిస్తానని తెలిపారు. "బంగాల్ లో జరిగిన ర్యాలీలు, రోడ్‌షోల సమయంలో నాకు ఎంతో హృద్యమైన సందేశాలు, చిత్రపటాలను అందించారు. వాటిని నేను ఎప్పటికీ మర్చిపోలేను. కార్యక్రమాలు ముగిసిన తర్వాత రాత్రి వేళల్లో ఆయా చిత్రపటాలను నేను నిశితంగా చూస్తూ, ఆ కళాకారుల భావోద్వేగాలను అర్థం చేసుకుంటాను. నేను ప్రతి సందేశాన్ని, లేఖను చదువుతాను. కొన్నింటిలో మీ బాధ కనిపిస్తుంది. మరికొన్నింటిలో మీ దీవెనలు ఉంటాయి" అని మోదీ చెప్పారు.

నా బాధ్యతలను నెరవేరుస్తా!

మరోవైపు, దశాబ్దాల తన రాజకీయ ప్రయాణాన్ని మోదీ ప్రస్తావించారు. సంస్థాగత, ఎన్నికల బాధ్యతల్లో తాను నిరంతరం నిమగ్నమై ఉన్నానని మోదీ పేర్కొన్నారు. "గత మూడు, నాలుగు దశాబ్దాలుగా నేను దేశంలోని ప్రతి మూలకు ప్రయాణించాను. రాజకీయాల్లోకి వచ్చి, బీజేపీలో చేరినప్పటి నుంచి, పార్టీ కార్యకర్తగా నాకు అప్పగించిన ప్రతి బాధ్యతను, ఎన్నికల విధులతో సహా నిర్వర్తిస్తున్నాను. పగలు, రాత్రి అని గానీ, వాతావరణం ఎలా ఉందనిగానీ చూడకుండా నిరంతరం ముందుకు సాగుతుంటాను. నేను ఇల్లు వదిలినప్పటి నుంచి మీ మధ్యనే ఓదార్పును, ప్రశాంతతను పొందుతున్నాను. మీరే నా కుటుంబం" అని ఆయన అద్వేగంగా అన్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఉన్న బారక్‌పుర్ అసెంబ్లీ నియోజక వర్గం, రెండో దశ ఎన్నికల్లో త్రిముఖ పోటీకి సిద్ధమైంది. ఈ జనరల్ సీటులో ప్రస్తుత ఎమ్మెల్యే, తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థి, సినీ దర్శకుడు రాజ్ చక్రవర్తి పోటీ చేస్తున్నారు. సీపీఐ(ఎం) తరఫున సుమన్ రంజన్ బందోపాధ్యాయ బరిలోకి దిగారు. బీజేపీ తరఫున కౌస్తవ్ బాగ్చీ రంగంలోకి దిగారు. ఆయన తరఫున ప్రధాని మోదీ ఇవాళ ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఉత్తర కోల్‌కతా రోడ్‌షో ప్రారంభించే ముందు ప్రధాని మోదీ 300 ఏళ్లనాటి తాంతనియా కాళీబారి ఆలయంలో అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. 1703లో వెలసిన ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందినది. ఇక్కడ కాళీ మాతను సిద్ధేశ్వరిగా పూజిస్తారు. రామకృష్ణ పరమహంస ఈ ఆలయంలోనే పూజలు చేసేవారని ప్రతీతి. కాగా, ఎన్నికల కమిషన్ గణాంకాల ప్రకారం, గురువాతం ముగిసిన బంగాల్ మొదటి దశ పోలింగ్?లో 91.78 శాతం ఓటింగ్ నమోదైంది. రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. కాగా నేటితో బంగాల్ రెండో దశ ఎన్నికల ప్రచారం ముగియనుంది. మే 4న బంగాల్?తోపాటు అసోం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

# బీఆర్ఎస్‌పై సీఎం సంచలన కామెంట్స్

మొదటిపేజీ తరువాయి – ఉంటుందని, ఆ ఉద్దేశం నెరవేరిన తర్వాత దానికి ప్రాముఖ్యత ఉండదని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కేసీఆర్ స్థాపించిన పార్టీ మనుగడ దాదాపు ముగిసిందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుత స్థితిని ముఖ్యమంత్రి ఒక కఠినమైన ఉదాహరణతో వివరించారు. చనిపోయిన శవానికి ఎంత అలంకరణ చేసినా తిరిగి ప్రాణం రాదని, బీఆర్ఎస్ పరిస్థితి కూడా సరిగ్గా అలాగే ఉందని ఆయన అన్నారు. ఆ పార్టీకి ఘనమైన గతం ఉండవచ్చు కానీ, భవిష్యత్తు మాత్రం అస్సలు లేదని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ ఏది చేసినా ప్రజలు ఆదరించారని, అప్పట్లో వారు చేసిన దాడులను, అవమానాలను ప్రజలు భరించారని గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు కూడా అదే పంథాలో సాగుతామంటే తెలంగాణ సమాజం అంగీకరించబోదని ఆయన హెచ్చరించారు. పదేళ్ల అధికారంలో బీఆర్ఎస్ నాయకులకు అహంకారం, గర్వం తలకెక్కిందని ముఖ్యమంత్రి విమర్శించారు. ఆ అహంభావం వల్లే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు వారిని ఓడించారని, ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 'గుండు సున్నా' ఇచ్చి బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. కేసీఆర్ కుటుంబంతో తెలంగాణ ప్రజలకు ఉన్న బంధం పూర్తిగా తెగిపోయిందని, ఇప్పుడు ఆ కుటుంబం పడుతున్న తాపత్రయం అంతా కేవలం తమ ఉనికిని కాపాడుకోవడానికేనని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం బీఆర్ఎస్ నేతలు చేస్తున్న పనులన్నీ కేవలం నటన అని, ఒక ముసుగు వేసుకుని మళ్ళీ ప్రజల ముందుకు వస్తున్నారని ధ్వజమెత్తారు. కవిత కొత్త పార్టీ ప్రకటన, కుటుంబంలో నెలకొన్న అంతర్గత విభేదాల గురించి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఒకే చెరువు నుంచి వచ్చిన నీరు రంగు, రుచి మారదు" అంటూ, కుటుంబ పంచాయతీలతో పుట్టుకొచ్చిన కొత్త సంస్థలను ప్రజలపై రుద్దవద్దని ఆయన సూచించారు. రాష్ట్రంలో కొత్త పార్టీ అవసరం లేదని, ఉన్న బీఆర్ఎస్ పార్టీనే నిలుస్తుందా లేదా అన్న స్థితిలో ఉందని వ్యాఖ్యానిస్తూ, కవిత కొత్త పార్టీపై పరోక్షంగా సెటైర్లు వేశారు. కేసీఆర్ ఆరోగ్యం బాగలేదని తెలిసినప్పుడు మానవత్వంతో తాను పరామర్శించానని, అసెంబ్లీకి ఆయన వచ్చినప్పుడు యోగక్షేమాలు కనుక్కున్నది తానేనని గుర్తు చేశారు. కేసీఆర్ తనకు కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమేనని, శత్రువు కాదని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని, ఆయన ఆరోగ్యంగా ఉంటేనే రాజకీయంగా తమకు మంచిదని పేర్కొన్నారు.

## పెట్రోల్ డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు: తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్



**చిలకలూరిపేట ఏప్రిల్ 27( అఖండ భూమి న్యూస్):** పట్టణంలో డీజిల్ కొరత ఉందంటూ వస్తున్న పుకార్లను నమ్మవద్దని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిలకలూరిపేట తహసీల్దార్ మహమ్మద్ హుస్సేన్ హెచ్చరించారు. సోమవారం ఆయన పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం డీజిల్ కొరత ఉందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది పూర్తిగా వాస్తవ విరుద్ధమని స్పష్టం చేశారు. మండలంలోని అన్ని బంకుల్లో తనిఖీలు నిర్వహించామని, ఎక్కడా నిల్వల సమస్య లేదని ఆయన తెలిపారు.బంకుల్లో తగినంత స్టాక్ అందుబాటులో ఉంది. ఎవరైనా యజమానులు నిల్వలు ఉండి కూడా వినియోగదారులకు డీజిల్ పోయకుండా ఇబ్బంది పెడితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా బంకులను సీజ్ చేస్తాం. అని ఆయన హెచ్చరించారు. వినియోగదారులు ఆందోళన చెందాల్సిన పని లేదని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ సూచించారు. ఈ తనిఖీల్లో రెవెన్యూ సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో వెల్‌నెస్ సెంటర్లకు భూమి పూజ చేసిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

--ప్రజల ఆరోగ్యమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం

--ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి



**ఏలేశ్వరం, ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ప్రజల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచే దిశగా స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా ఎంపీపీల సమాఖ్య సంఘ అధ్యక్షులు,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి కీలక చర్యలు చేపట్టారు.గ్రామంలోని సచివాలయం 1 పరిధిలో అసంపూర్తిగా నిలిచిపోయిన వెల్‌నెస్ సెంటర్ నిర్మాణాన్ని తిరిగి ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి భూమి పూజ చేశారు.అలాగే సచివాలయం 2 పరిధిలో నూతనంగా మంజూరైన వెల్‌నెస్ సెంటర్‌కు కూడా ఆయన కూటమి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని,ఈ వెల్‌నెస్ సెంటర్లు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే స్థానికులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామరాజు వర్మ,ఎంపీటీసి బుద్ధ సత్యవతి ఈశ్వరరావు,సుంకర సత్యనారాయణ,కూటమి నాయకులు దనేకుల భద్రరావు,బస్సా ప్రసాద్,మైరాల కనకారావు,జిగటాపు సూరిబాబు,చిక్కాల లక్ష్మణరావు,కొప్పుల బాబ్జి నూకతాటి ఈశ్వరుడు,పెంటకోట శ్రీధర్,సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మండలంలో వరి కోత యంత్రాలకు డీజిల్ కూపన్ల పంపిణీ

తహశీల్దార్ సూర్యప్రభ,ఏవో జోకా అమృత



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం ఎస్ హరేంధీర ప్రసాద్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండలంలో వరి కోత యంత్రాలకు అవసరమైన డీజిల్ కూపన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏలూరు గ్రామానికి చెందిన వరి కోత యంత్ర యాజమానికి ఒక్క యంత్రానికి 70 లీటర్ల చొప్పున డీజిల్ కూపన్‌ను తహసీల్దార్ ఎం సూర్యప్రభ మరియు మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత కలిసి సంయుక్తంగా అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వ్యవసాయ పనులకు అవసరమైన డీజిల్‌కు ఎటువంటి కొరత లేదని,రైతుల అవసరాలకు అనుగుణంగా డీజిల్ సరఫరా అందుబాటులో ఉందని తెలిపారు.అలాగే వరి కోత యంత్రాలు మరియు ఇతర వ్యవసాయ వాహనాలకు డీజిల్ అవసరమైన రైతులు ముందుగా తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం సిబ్బందితో కూపన్‌పై సంతకం చేయించుకోవాలని సూచించారు.అనంతరం వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారుల సమక్షంలో కూపన్లు పంపిణీ చేయబడుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్వో ఈపి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ వారి కుటుంబ సభ్యులకి నా ప్రగాఢ సానుభూతి

పత్తికొండ నియోజకవర్గ జనసేన యువ నాయకులు జొన్నగిరి చక్కా రాజు.



**తుగ్గలి ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ జనసేన యువ నాయకులు జొన్నగిరి చక్కా రాజు ఇతర నాయకులతో కలిసి ఇటీవల మరణించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ శ్రద్ధాంజలి అర్పించారు. తరువాత ఆయన నాదెండ్ల భాస్కరరావు గారి కుటుంబాన్ని కలిసి, ఆయన కుమారుడు ఆంధ్రప్రదేశ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ను మరియు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట తెలంగాణ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జ్ వెల్దుర్తి నాగేష్ ఉన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికి చర్యలు

మండల అభివృద్ధి అధికారి "జేడివి ప్రసాద్ "



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి వచ్చిన వినతులను పరిష్కరించి సత్వర చర్యలు తీసుకున్నట్టు మండలాభివృద్ధి అధికారి జీవిడి ప్రసాద్ అన్నారు. కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సమావేశానికి ఇంజినీరింగ్, రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, విద్యుత్, సివిల్ సప్లయి, తదితర శాఖల అధికారులు హాజరై ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించినట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. దీనిలో భాగంగా భూ సమస్య పరిష్కారాం కోరుతూ 7, విద్యుత్,1, సివిల్ సప్లయి భూమి సర్వే చేయాలని 5 మొత్తం 8 దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చినట్టు ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. తమ పరిధిలో ఉన్న వాటిని త్వరితంగా పరిష్కారం అయ్యేటట్లు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ గ్రీవెన్స్ లో ఆర్ ఐ రాజన్నదొర, విద్యుత్ శాఖ ఏ ఈ సతీష్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏ ఓ శివరామ ప్రసాద్, ఆర్ డబ్ల్యు ఎస్ జే ఈ సాయికృష్ణ, పిఏ సి ఎస్ మేనేజర్, పోలీస్, ఫారెస్ట్ తదితర శాఖ అధికార్లు పాల్గొన్నారు.

## ఇంధన కొరత లేదు ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరంలేదు మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీహరిబాబు



**చిలకలూరిపేట ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** గత కొద్దిరోజులుగా సోషల్ మీడియా వేదికగా చిలకలూరిపేటలో ఇంధన కొరత ఏర్పడనుందనే వార్తలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈనేపథ్యంలో, సామాన్యుల ఆందోళనను గమనించిన చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు సోమవారం రంగంలోకి దిగారు. పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను అకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని సమీక్షించారు.



**క్షేత్రస్థాయిలో ఏం జరిగింది..**

పట్టణంలోని ప్రధాన ఇంధన కేంద్రాలను సందర్శించి,నిల్వ సామర్థ్యం మరియు ప్రస్తుత స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం ఆయన పలు కీలక విషయాలను వెల్లడించారు.

**సరిపడా నిల్వలు..ఉన్నాయి**

పట్టణంలో ఎక్కడా ఇంధన కొరత లేదని, అన్ని బంకుల్లో సరిపడా పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు.?సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను చూసి ప్రజలు అనవసరంగా భయాందోళన చెందవద్దని కోరారు. బంకు యజమానులు ఎవరైనా కావాలని నిల్వలను దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు.సరఫరా సాధారణంగానే ఉంది. కేవలం అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయండి.

పి.శ్రీహరిబాబు మున్సిపల్ కమిషనర్ ?ప్రజలకు సూచనలు..

వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి వేదికల్లో వచ్చే ధృవీకరించని వార్తలను ఫార్వార్డ్ చేయవద్దు. అత్యవసరమైతే తప్ప పెద్ద ఎత్తున ఇంధనాన్ని నిల్వ చేసే ప్రయత్నం చేయకండి.?అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని గమనించండి.?మున్సిపల్ యంత్రాంగం తీసుకున్న ఈ సత్వర చర్యతో పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.ఇంధన సరఫరా సజావుగా సాగుతుందని కమిషనర్ ఇచ్చిన భరోసాతో బంకుల వద్ద రద్దీ తగ్గే అవకాశం కనిపిస్తోంది.

## గుడ్ ఈవెనింగ్





**అనంతపురం ((ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం నగరంలో గత వారం రోజులుగా వెలుగులోకి వస్తున్న హనీ ట్రాప్ రాకెట్ ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ తెలిపారు. ఈ రాకెట్‌లో రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు, ఇతర ప్రభావశీల వ్యక్తుల ప్రమేయం బయటపడటం అత్యంత ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. తమను తాము దేశభక్తులుగా చెప్పుకుంటూ, మహిళల గౌరవం గురించి గొప్పలు చెప్పుకునే కొన్ని రాజకీయ పార్టీ నాయకులే డబ్బుల కోసం మహిళల అక్రమ వినియోగం, బ్లాక్‌మెయిల్ వంటి నేరాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు బయటపడటం తీవ్రంగా ఖండనీయమన్నారు. ఇలాంటి చర్యలు సమాజ నైతిక విలువలకు భంగం కలిగిస్తాయని విమర్శించారు. ప్రధాన నిందితురాలు చిన్ని అలియాస్ రంగమ్మ ఆధ్వర్యంలో నడిచిన ఈ ముఠా, వ్యాపారులు, ఉద్యోగులు, రైతులు, రిటైర్డ్ అధికారులు, పోలీసు కుటుంబ సభ్యులు వంటి పలువురిని లక్ష్యంగా చేసుకుని భారీ మొత్తాల్లో డబ్బులు దోచుకున్నట్లు సమాచారం. ఇప్పటివరకు కనీసం 20 మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. బాధితులలో మాజీ సైనికులు, బంగారం వ్యాపారులు, ఉపాధ్యాయులు, వీఆర్వోలు, బ్యాంకు అధికారులు తదితరులు ఉన్నారని సమాచారం. ఈ వ్యవహారంపై జిల్లా పోలీసులకు ముందుగానే సమాచారం ఉన్నప్పటికీ తగిన సమయంలో చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ రాకెట్ విస్తరించిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ప్రస్తుతం పోలీసు ఉన్నతాధికారులు ఒత్తిళ్లను లెక్కచేయకుండా దర్యాప్తు వేగవంతం చేసి, నిందితులను అరెస్టు చేయడం, సంబంధిత పోలీసు అధికారులపై సస్పెన్షన్ మరియు తొలగింపు చర్యలు తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. అదేవిధంగా, ఈ రాకెట్‌కు కొందరు రాజకీయ నాయకులతో ఆర్థిక లావాదేవీలు ఉన్నట్లు బయటపడటం మరింత తీవ్రమైన విషయం అన్నారు. కొందరు నాయకులు నిందితులను కాపాడేందుకు పైరవీలు చేసినట్లు వస్తున్న సమాచారం ప్రజాస్వామ్యానికి ముప్పని పేర్కొన్నారు. అందువల్ల, ఈ కేసులో ఎవరైనా ఎంత ప్రభావవంతులైన సరే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విచారణ పూర్తి చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోంది. బాధితులకు న్యాయం చేయడంతో పాటు, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. అనంతపురం ప్రజలు నిష్పక్షపాత దర్యాప్తుకు పూర్తి మద్దతు ఇస్తారని, దోషులను కఠినంగా శిక్షించడంతో పాటు అవసరమైతే నగర బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవాన్ని కాపాడే దిశగా ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు.

## సేవారత్న, ఉగాది జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు



**నర్సీపట్నం ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** సమాజసేవలో విశేష కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు మరోసారి ప్రత్యేక గుర్తింపు సాధించారు. చిన్ననాటి నుంచే సేవా కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకున్న ఆయన, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ ముందుకు సాగుతున్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న కృష్ణారావు, నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఎదురవుతున్న పలు సమస్యలను సమర్థవంతంగా పరిష్కరిస్తూ స్థానికుల ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా, సొంత నిధులతో ఆర్వో నీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేసి రైతులు, వ్యాపారులకు శుద్ధమైన తాగునీరు అందించే ఏర్పాట్లు చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు. సమాజ సేవలో చేసిన విశేష కృషికి గాను ఆయనకు పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. విశాఖపట్నంలోని డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మదర్ థెరిసా సేవా సంస్థ నుంచి సేవారత్న ఉగాది జీవిత సాఫల్య పురస్కారం -- 2026, అలాగే గ్లోబల్ ఫౌండేషన్ నుంచి సేవాజ్యోతి ఉగాది జీవిత సాఫల్య పురస్కారం -- 2026ను అందుకున్నారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.కృష్ణమూర్తి మాట్లాడుతూ కృష్ణారావు ఇలాగే మరింత ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంచినీటి సమస్య పరిష్కారం చూపిన అధికారులకు కృతజ్ఞతలు

సామాజిక సేవకుడు ఆర్థిఐ జిల్లా కోఆర్డినేటర్ "అర్జున్ రెడ్డి"



**కొయ్యూరు అల్లూరి జిల్లా ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కరించాలంటూ అధికారులకు తెలియజేసిన వెంటనే పరిష్కార మార్గం చూపారని సామాజిక సేవకుడు జిల్లా ఆర్టిఐ కోఆర్డినేటర్ అర్జున్ రెడ్డి అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో కొమ్మిక పంచాయతీ బొర్రంపేట,కర్ణిక పాలెం, కొమ్మిక, దేగల పాలెం గ్రామాల ప్రజలు మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని మండల అధికారులకు పంచాయతీ కార్యదర్శి తెలియజేసిన వెంటనే ఆదివారం మంచినీటి బోర్లను మరమ్మర్తులు చేయించడం జరిగిందన్నారు. దీంతో మండల అభివృద్ధి అధికారి జెడివి ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ను గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలియజేసారని తెలిపారు. ఇదే విధంగా మండలంలో వివిధ ప్రాంతాల్లో మరమ్మతులకు గురై మూలక చేరిన చేతి బోర్లు అన్నింటిని వినియోగంలోకి తీసుకురావాలని అర్జున్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను కోరారు

## నాతవరం జనసేన కార్యాలయంలో జనవాణి కార్యక్రమం



**నాతవరం ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం జనవాణి కార్యక్రమం నిర్వహించారు. జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి మొత్తం 9 వినతులు అందినట్లు తెలిపారు. జిల్లేడుపూడి పంచాయతీ వై.వెంకయ్యపాలెం చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులకు కొందరు ఆటంకం కలిగిస్తున్నారని, పనులను కొనసాగించాలని గ్రామస్తులు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి సమస్యను వివరించారు. అలాగే విద్యుత్, డ్రైనేజీ, భూ సమస్యలపై కూడా వినతులు అందాయని తెలిపారు. జనసేన అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు వెలగల వెంకటరమణ, నాయకుడు మాకిరెడ్డి వెంకటరమణ, గుడివాడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి భరోసా....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల పట్టణం బొమ్మలసత్రం నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన ప్రజాదర్బార్‌లో తీవ్ర క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న తంబాళ్లి.వీరకుమార్ కుటుంబ సభ్యులు తమ సమస్యను వివరించగా,వెంటనే స్పందించిన నంద్యాల ఎం.పీ డా.బైరెడ్డి.శబరి రెడ్డి భరోసా ఇచ్చారు.హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్‌లో డొనేటెడ్ థెరపీ చికిత్స కోసం అవసరమైన 2,40,000 (రెండు లక్షల నలభై వేల రూపాయలు) విలువైన సి.జి.హెచ్.ఎస్ అనుమతి పత్రాన్ని ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మంజూరు చేయించారు.నంద్యాల లలో వారి సమస్యను విన్న వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే ఆర్డర్స్ ఇష్యూ చేపించారు.సహాయం అందించిన నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరికి వీరకుమార్ కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలిపారు.

## విజయవంతంగా 7 ఏళ్లు పూర్తి.. 8వ వసంతంలోకి అడుగుపెట్టిన 'వేదనిధి లిమిటెడ్'





**ఆలమూరు,ఏప్రియల్ 27(అఖండ భూమి న్యూస్):** తణుకు వేదనిధి లిమిటెడ్ నేటితో ఏడు సంవత్సరాల మైలురాయిని విజయవంతంగా అధిగమించి, ఎనిమిదో సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని సంస్థ కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో కస్టమర్స్ పాల్గొన్నారు. భారీ బాణాసంచా కాల్పులతో వేడుకలను ఘనంగా నిర్వహించారు.గడిచిన ఏడేళ్ల కాలంలో వేదనిది లిమిటెడ్ తన అద్భుతమైన సేవలతో వేలాది మంది వినియోగదారుల నమ్మకాన్ని గెలుచుకుంది. ఈ ప్రయాణంలో ఎదురైన సవాళ్లను అధిగమిస్తూ, నాణ్యత మరియు పారదర్శకతకు మారుపేరుగా నిలిచింది.ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ గడుగొయ్యల వివేకానంద స్వామి మరియు మేనేజింగ్ డైరెక్టర్ మణితేజ మాట్లాడుతూ మా ఈ ఏడేళ్ల ప్రయాణంలో మాకు అండగా నిలిచిన కస్టమర్ల దేవుళ్ళకు, అంకితభావంతో పనిచేసిన మా సిబ్బందికి మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్నమైన సేవలతో, సామాజిక బాధ్యతతో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్తామని ఆశిస్తున్నామని వారు అన్నారు.

# పెట్రోల్ డీజిల్ బంకుల దగ్గర నో స్టాక్ బోర్డ్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్డర్ ఏమైనట్లు.

సిఐటియు మండల కార్యదర్శి.ఎం.రవి చంద్ర.




**పత్తికొండ ఏప్రిల్ 27అఖండ భూమి న్యూస్:**పత్తికొండ పట్టణంలో నెలకొన్న పెట్రోల్ డీజిల్ కొరతను తీర్చండని సోమవారం పత్తికొండ పట్టణంలోని హెచ్ పి.పెట్రోల్ బంక్ దగ్గర సిఐటియు మం డల కార్యదర్శి ఎం.రవిచంద్ర, ఆధ్వర్యం లో ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సాక్షా త్తు రాష్ట్ర ముఖ్యమంత్రి పెట్రోల్ డీజిల్ బంకుల దగ్గర నో స్టాక్ బోర్డు కనిపిస్తే ఆ పెట్రోల్ బంకుల యాజమాన్యంపై చర్య లు తప్పవని ప్రకటించినా పత్తికొండ ప ట్టణంలోని దినేష్ పెట్రోల్ బంక్ దగ్గర నో స్టాక్ బోర్డ్ దర్శనమిచ్చిందని ఒక దినేష్ పెట్రోల్ బంకే కాదు నయాగరా సిద్ధం హోసూరు రోడ్డులో ఉన్న పెట్రోల్ బంకు ల దగ్గర ఇదే పరిస్థితి అని ముఖ్యమం త్రి మాటకు విలువ ఎక్కడ అని వెంటనే పత్తికొండ పట్టణంలో ఉన్న నాలుగు పె ట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్ అందు బాటులో ఉంచి వాహనదారులకు ఊర ట కల్పించాలని ఆయన డిమాండ్ చేశా రు. సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ముందు రోడ్డు పైన బైఠాయించి ఉద్య మం ఉధృతం చేస్తామన్నారు పెట్రోల్ డీజిల్ పై ఆధారపడి బ్రతికే కార్మికులకు రోజు వారి కూలి ప్రకారంగా వారిని ఆర్థి కంగా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ముఖ్యంగా పత్తికొండలో ఉన్న నాలుగు పెట్రోల్ బంకుల్లో కృత్రిమంగా పెట్రోల్ డీజిల్ కొరతను సృష్టిస్తున్నారని పెట్రోల్ డీజిల్ వచ్చిన బ్యారెల్లకు బాటి ళ్లకు డ్రమ్ములకు నింపుతూ వాహనాల కు నో స్టాక్ అంటూ చెబుతున్నారని దీ నిపైన వెంటనే సంబంధిత ఆర్డీవో తాసి ల్దార్ పెట్రోల్ బంకుల దగ్గరకు వెళ్లి పరిశీ లించి తగు చర్యలు తీసుకోవాలని ఆ యన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు నడిపి రంగా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఏపీ.ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్-జి.నాగముని

**నందికొట్కూరు ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** తిరుమల -తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని ఏపీ.ఈ.డబ్ల్యు.ఐ.డి.సి రాష్ట్ర డైరెక్టర్ ఉ ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉ న్యాయవాది జి.నాగముని దర్శించుకోవడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా టి.టి.డి వారు భక్తులకు కల్పిస్తున్న ఉచిత అన్నదాన కార్యక్రమాలు,అన్ని రకాల వసతులు,లడ్డూల పంపిణీ కార్యక్రమాలు బాగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీ.ఈ.డబ్ల్యు.ఐ.డీ.సీ రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని ఉమ్మడి కర్నూలు జిల్లాలో,మరియు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మతాల ప్రజలు,రైతులు,కూలీలు,ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో,కలిసి వెలిసి ఆనందంగా జీవించాలని అందులో మా కుటుంబం ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ కోరుకోవడం జరిగింది.అంతే కాకుండా ముఖ్య మంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడు మరియు యువ నాయకులు నారా.లోకేష్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రం మరింత అభివృద్ధి



చెందాలని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరింత ఆయుష్షు,ఆరోగ్యం ఆ దేవుడు ఆ కుటుంబానికి ప్రసాదించి,రాష్ట్ర ప్రజలకు మరింత సంక్షేమ పథకాలను అందించాలని రాష్ట్రం ఆర్థిక అభివృద్ధిలో ముందంజలో ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ రాష్ట్రం పైన దేశం పైన ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకోని కోరుకోవడం జరిగిందని అయన అన్నారు.

# రింగువల నుండి కాపాడండి మహాప్రభో




**కాట్రేనికోన ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** బలుసు తిప్ప గ్రామంలో గోదావరి నదిలో రింగ్ వలలు ఉపయోగించి మత్స్య సంపదను మొత్తం లాగేస్తున్నారని, ఇదే కొనసాగితే తమ జీవనాధారం దెబ్బతింటుందని బలుసు తిప్పకు చెందిన బాధిత మత్స్యకారులు సోమవారం కాట్రేనికోన పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. సుమారు 500 మంది మత్స్యకారులు ఆటోలలో పోలీస్ స్టేషన్కు చేరుకునే ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం చేయాలని కోరారు. రింగు వలన వినియోగిస్తున్న వారిని పోలీస్ స్టేషన్కు రప్పించారు. ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో గ్రామంలో శాంతిభద్రతల విషయమై వివాదాలు తలెత్తకూడదని పోలీసులు చెప్పారు. రింగ్ వల వాడకాన్ని పూర్తిగా మానేయాలని, గ్రామంలో ఏ మత్స్యకారుడు కూడా దీనిని వినియోగించకూడదని ఇరువర్గాలు నిర్ణయించాయి. అంతేకాక ఈ విషయాన్ని కాగితాల పూర్వకంగా తెలియజేయాలని నిర్ణయించాయి. అనంతరం రింగ్ వలలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అసలు రింగు వలలు అంటే ఏమిటి : సంప్రదాయక వలలు ద్వారా సాధారణంగా మత్స్యకారులు గోదావరి నదిలో వేట కొనసాగిస్తుంటారు. అన్ని రకాల చేపలు ఈ వలలో పడవు. అందరికీ వేట సాగించే అవకాశం ఉంటుంది. అయితే రింగ్ వల వినియోగించినట్లయితే అన్ని రకాలచేపలు, రొయ్యలు వంటివి పడుతూ ఉంటాయి. మిగతా వేటసాగించే మత్స్యకారులకు చేపలు లభించకపోవచ్చు. ఇదే మిగతా మత్స్యకారులకు ఆందోళన కలిగించే అంశంగా మారడంతో పోలీస్ స్టేషన్ కు తరలి వెళ్లారు.

**కూటమిలో చిచ్చు** : జనసేన పార్టీకి చెందిన వనమాడి మోసియా అనే మత్స్యకారుడు ఈ రింగ్ వలను వినియోగించడంతో టిడిపి పార్టీకి చెందిన మత్స్యకారులకు నచ్చలేదు. సాంప్రదాయ పద్ధతిలో వేట కొనసాగించాలని అడ్డు తగిలారు. దీంతో వీరికి మద్దతుగా వైసిపి పార్టీ మద్దతు దారులు నిలిచారు. అనంతరం కొట్లాటకు దారితీసింది. మరోపక్క కూటమి పార్టీలో చిచ్చు రేగింది. పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడంతో ప్రస్తుతానికి కథ సుఖాంతం అయింది. మరలా కొంతమంది రింగు వలన వినియోగించే అవకాశం లేకపోలేదని ఇదే గ్రామానికి చెందిన మత్స్యకారుడు తెలిపారు.

# పెట్రోల్ డీజిల్ కృత్రిమ కొరత సృష్టిస్తు న్న వారిపై చర్యలు తీసుకోవాలి. ఏఐవై ఎఫ్






**పత్తికొండ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** డీజిల్,పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవా లని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవా రం పత్తికొండ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ కార్య క్రమానికి ఏఐవైఎఫ్ పత్తికొండ మండల కార్యదర్శి దొంగ్రి అల్తాఫ్ అధ్యక్షత నిర్వ హించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి కా రుమంచి ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్.మాట్లాడుతూ పత్తికొండ మండలంతో పాటు జిల్లా వ్యాప్తంగా గ త నాలుగు రోజులుగా పెట్రోల్ దొరకక ప్రజలు అనేక ఇబ్బందులు పడతా ఉం టే జిల్లా అధికార యంత్రాంగం మాత్రం డీజిల్,పెట్రోల్,గ్యాస్,కొరత లేదు అం టూ ప్రకటనలకే పరిమితం అవుతా ఉ న్నారుతప్ప క్షేత్రస్థాయిలో ప్రజల ఇబ్బం దులు పట్టించుకోవడం లేదన్నారు పత్తి కొండలో గత 5 రోజుల నుండి అన్ని పె ట్రోల్ బంకులో నో స్టాక్ బోర్డుల దర్శన మిస్తున్నాయని ఒకటి రెండు పెట్రోల్ బంకులో పెట్రోల్ ఉంటే ప్రజలు క్యూలై న్లో గంటల తరబడి వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని గంటలు వేచి ఉ న్న కొంతమందికి పెట్రోల్ దొరకక బండ్లు తోచుకుంటూ ఇండ్లకు వెళ్తున్న పరిస్థితి దాపరించిందని వారు ఆవేదన వ్యక్తం చే శారు పెట్రోల్ కొరత వల్ల చాలామంది డె లివరీ బాయ్స్,ఆఫీస్ కి వెళ్లేవారు, ఆటో డ్రైవర్లు ఇండ్లకే పరిమితం కావలసిన ప రిస్థితి దాపరించిందని వారు మండిప డ్డారు పెట్రోల్,డీజిల్ కొరత ఒక వాహ నాలకే పరిమితం కాదని దీనివల్ల నిత్య వసర వస్తువుల ధరలు కూడా విపరీతం గా పెరిగి సామాన్య, మధ్యతరగతి అనే క ఇబ్బందులు పడుతున్నారని వారు చె ప్పగా ఆర్డీవో స్పందించకపోవడంతో ఏ ఐవైఎఫ్ నాయకులు ఆర్డీవో కార్యాల యంలో ముట్టడించడం జరిగింది చివ రకు మండల సిఐ జయన్న పోలీసులు వచ్చి పత్తికొండ మండలంలో పెట్రోల్ డీ జిల్ కొరత లేదనేది నిజమైతే,వాటిని ని లువ ఉంచుకొని కృత్రిమ కొరత సృష్టిం చి బ్లాక్ లో అధిక రేటుకు అమ్ముకునే వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చ ట్టపరమైన చర్యలు తీసుకుంటామని చె ప్పడం జరిగింది.అలాకాకుండా జిల్లా అ ధికార యంత్రాంగం సామాన్య ప్రజల గాలికి వదిలేసి మేం పత్రికా ప్రకటనలకే పరిమితం అవుతాం అంటే అఖిల భా రత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ గా చూస్తూ ఊరుకోమని కృత్రిమ కొరత సృష్టించే వారిపై అవసరమైతే ప్రత్యక్ష దాడులు చేస్తామని, దానికి పాలకులు అధికారుల బాధ్యత వహించవలసి ఉం టుందని వారు హెచ్చరించారు ఈ కార్య క్రమంలో ఏఐటీయుసి నాయకులు నెట్టి కంటయ్య.ఈరన్న సిపిఐ పార్టీ పందికోన శాఖ సెక్రెటరీ రవి.ఏఐవైఎఫ్ నాయకు లు ఇర్ఫాన్, దస్తగిరి,హుస్సేన్.రసూల్. మక్బూల్. షఫీ. సలీం .రవి .భాష. రఫీ శేక్షావలి తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ రంగ సమస్యలపై నందికొట్కూరు

సబ్-డివిజన్ వ్యాప్తంగా సంపూర్ణ బంద్ --అపూర్వ ఐక్యతతో ఘన విజయం....!!

గ్రామం నుంచి పట్టణం వరకు అన్ని దుకాణాలు మూత --ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక...!!

రైతుల కోసం డీలర్లు ఏకమై పోరాటం --గుజ్జుల.గౌరీశ్వర నాయుడు



**నందికొట్కూరు ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు పట్టణంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన కీలక సమస్యల పరిష్కారం కోసం జాతీయ స్థాయి పిలుపు మేరకు నిర్వహించిన ఒక రోజు సంపూర్ణ బంద్ నందికొట్కూరు మండలం మరియు సబ్-డివిజన్ పరిధిలో అఖండ విజయాన్ని సాధించింది.గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఉన్న ఎరువులు,పురుగుమందులు,విత్తనాల డీలర్లు అపూర్వ ఐక్యతతో ముందుకు వచ్చి బంద్‌ను సంపూర్ణంగా విజయవంతం చేశారు.అన్ని దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసి రైతుల సమస్యల పట్ల తమ సంఘీభావాన్ని చాటుతూ ప్రభుత్వానికి గట్టిగా తమ స్వరాన్ని వినిపించారు.ఈ సందర్భంగా డీలర్ల సంఘం నాయకులు గుజ్జుల.గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో ఉంది.రైతులకు న్యాయం జరగాలంటే సరఫరా వ్యవస్థలో తక్షణ మార్పులు అనివార్యం ప్రభుత్వాలు ఇకనైనా స్పందించి రైతులు,డీలర్ల సంక్షేమం కోసం దృఢమైన చర్యలు చేపట్టాలి అని స్పష్టం చేశారు.ఈ బంద్ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి డీలర్‌కు,సంఘ నాయకులకు మరియు సహకరించిన రైతులకు డీలర్స్ అసోసియేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.ఈ సంఘీభావం ద్వారా ప్రభుత్వానికి బలమైన సందేశం వెళ్లిందని,వ్యవసాయ సమస్యలపై విస్తృత చైతన్యం కలిగించడంలో ఈ బంద్ మైలు రాయిగా నిలిచిందని ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మన్యమన్య,మోహన్ బాబు,మీనీగ.నాగరాజు,మూలింటి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస లబ్ధిదారులకు ఊరట గడువు పొడిగించిన చింతూరు ఐటీడీఏ



**చింతూరు, ఏప్రిల్ 27 న్యూస్ రిపోర్టర్ యర్రం కాశి.(అఖండ భూమి న్యూస్):** విఆర్‌పురం మండలానికి చెందిన నాన్-ఎస్టీ ప్రాజెక్ట్ డిస్ప్లేస్డ్ ఫ్యామిలీస్ (గ్రాణఖీం) కోసం జరుగుతున్న పునరావాస ప్రక్రియలో కీలక మార్పు చోటుచేసుకుంది. ఆప్షన్ ఫారమ్‌ల సమర్పణ గడువును ఐటీడీఏ చింతూరు అధికారులు ఏప్రిల్ 30 వరకు పొడిగించారు.

**చివరి అవకాశం ఇదే...**

పునరావాస ప్రక్రియలో భాగంగా లబ్ధిదారులు తమ ఆప్షన్ ఫారమ్‌లను సమర్పించడానికి గతంలో ఈ నెల 28 వరకు గడువు నిర్ణయించారు. అయితే, పలువురు లబ్ధిదారులు ఇంకా ఫారమ్‌లను అందజేయలేదని, వారికి కూడా అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో అధికారులు మరో రెండు రోజుల గడువును అదనంగా ఇచ్చారు. ఈ గడువు పెంపును లబ్ధిదారులకు కల్పించిన చివరి అవకాశంగా అధికారులు పేర్కొన్నారు. దీనివల్ల నిలిచిపోయిన దరఖాస్తు ప్రక్రియ పూర్తయి, పునరావాస పనులు వేగవంతం అవుతాయని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఆశాభావం వ్యక్తం చేశారు.

**లబ్ధిదారులందరికీ సూచన:** విఆర్‌పురం మండలంలోని నాన్-ఎస్టీ లబ్ధిదారులు ఎవరైనా మిగిలి ఉంటే, వెంటనే ఆప్షన్ ఫారమ్‌లను పూర్తి చేసి ఏప్రిల్ 30వ తేదీ సాయంత్రం లోపు స్థానిక ఎంఆర్ఓ కార్యాలయంలో తప్పనిసరిగా అందజేయాలి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసిన తర్వాత ఎటువంటి అభ్యర్థనలను స్వీకరించే అవకాశం ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

# జేసీ నైదియా దేవిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు,ఏప్రియల్ 27(అఖండ భూమి న్యూస్):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నైదియాదేవిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం అమలాపురం ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. దుశ్శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు.

# మున్సిపల్ అధికారులు కాలువలు మరమ్మత్తులు చేయించండి

నర్సీపట్నం జనసేన పార్టీ సీనియర్ నాయకులు "అప్పన దొరబాబు "



**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ ఎదురుగా కూలిపోయి ఉన్న కాలువలను మున్సిపల్ అధికారులు మరమ్మత్తులు వెంటనే చేయించాలని నర్సీపట్నం జనసేన పార్టీ సీనియర్ నాయకులు అప్పన్న దొరబాబు కోరారు. సోమవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో అప్పన్న దొరబాబు మాట్లాడుతూ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న కాలువ గత ఎనిమిది నెలలుగా కూలిపోయి దర్శనం ఇస్తున్న విషయాన్ని స్థానికులు తమ దృష్టికి తీసుకురావడంతో వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కాలువల ప్రభావంతో అనారోగ్య పాడిన ప్రజలు పడే అవకాశం ఉందని వాటిని గుర్తించి మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి అక్కడ ప్రజలకు ఎటువంటి సమస్యలను కలగకుండా పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రజలు అనారోగ్య బారిన పడక ముందే వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన పార్టీ టౌన్ అధ్యక్షుడు అద్దె పల్లి గణేష్ జిల్లా జాయింట్ కార్యదర్శి రమణ రాజు పోతల గణేష్ నిద్ర కిరణ్ నాగు చిరంజీవి శ్రీను నాయుడు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఎమ్మెల్యే సత్యప్రభ పరామర్శ

భాస్కరరావు చిత్రపటానికి నివాళులు

నివాళులర్పించిన జనసేన నేతలు మేడిశెట్టి బాబీ,పెంటకోట మోహన్



**ప్రత్తిపాడు,ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సోమవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పరామర్శించారు.ఇటీవల ఆయన తండ్రి,ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ హైదరాబాద్‌లోని నాదెండ్ల స్వగృహానికి వెళ్లి భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం నాదెండ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి),లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్ తదితరులు ఎమ్మెల్యేతో కలిసి పాల్గొన్నారు.

# అన్నవరం సత్యదేవుడు ఆలయంలో నిత్య అన్నదాన ప్రసాదంలో స్వామివారి గోధుమ నూక ప్రసాదం పంపిణీ ప్రారంభించిన ఈవో, దేవస్థానం బోర్డు సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

అన్నవరం దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్, ఈవో లను మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ ధర్మకర్త పాలచర్ల నాగేంద్ర చౌదరి





**కాకినాడ జిల్లా జగ్గంపేట, అన్నవరం ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాలు సోమవారం నుండి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అన్నవరం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులు ఉదయాన్నే అన్నవరం చేరుకొని దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్ కుమార్ ను, ఈవోను మర్యాదపూర్వకంగా కలిసి దేవస్థానంలో జరుగుతున్న నిత్య అన్నదాన వంటలను పరిశీలించారు. అనంతరం కళ్యాణ మహోత్సవాలు పురస్కరించిన దేవస్థానం ట్రస్ట్ బోర్డు తీర్మానం ప్రకారం నేటి నుండి నిత్య అన్నదాన పథకంలో భక్తులకు సత్య దేవుడి గోధుమ నూక ప్రసాదాన్ని ఈవో తో కలిసి పాలచర్ల నాగేంద్ర చౌదరి భక్తులకు వడ్డించి ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం మన గోదావరి జిల్లాల ప్రజల ఆరాధ్యదైవం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో సత్యదేవుడు దివ్య కళ్యాణం వైభవంగా నిర్వహిస్తున్నామని నేటి నుండి భక్తులకు అన్న ప్రసాదంతో పాటు సత్యదేవుడు గోధుమను ఒక ప్రసాదాన్ని కూడా అందిస్తున్నామని నేటి నుండి సత్య దేవుడి దివ్యకళ్యాణం నిర్వహిస్తున్నామని ఈ కళ్యాణాన్ని వీక్షించేందుకు వచ్చే సామాన్య భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని వేసవి ఎద్దడిని తట్టుకునేందుకు చలవ పందేళ్లు, చల్లని మంచినీరు, నిత్య అన్నదానం అందించేందుకు తగు చర్యలు తీసుకున్నామని అన్నారు.

# క్రీడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలి

జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్.






**చింతూరు ఏప్రిల్ 27. న్యూస్ రిపోర్టర్ యర్రం కాశి ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆడాలని జే కేసి చైర్మన్ తెలుగుదేశం మండల అధ్యక్షులు మహమ్మద్ జమాల్ ఖాన్ అన్నారు. ఏప్రిల్ 6 తేదీన చుట్టూరూ ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడలు ప్రారంభం అయిన సందర్భంగా 27 తేదీ సోమవారం ముగిసాయి. ఈ క్రీడల్లో ఫస్ట్ ప్రైజ్ కుంట 11 టీం విజేత గా నిలిచింది. విఆర్ పురం మండలం మొలకలపల్లి కి చెందిన టీమ్ సెకండ్ ప్రైజ్ దక్కించుకుంది. విన్నర్ టీమ్ కు మొదటి ప్రైజ్ మనీ 50,0000, ములకలపల్లి టీమ్ కు రెండవ ప్రైజ్ మనీ ఘంటశ్రవన్ కుమార్ 25,0000 జమాల్ఖాన్ అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు క్రీడా స్ఫూర్తితో మాత్రమే ఆడాలని క్రీడల్లో రాణించాలంటే ఓర్పు నేర్పు సమయస్పూరి ఉండాలన్నారు.ఆరోగ్యం తో పాటు ఆత్మ విశ్వాసం కూడా క్రీడలతో పెరుగుతుందన్నారు.దానితో పాటుగా మంచి పోస్తికాహారం కూడా తీసుకోవాలని ఆరోగ్యమే అన్ని సంపాదలకన్న విలువైన దాని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారయ్య, జోగయ్య, సుబ్బయ్య, నాగయ్య, సాల్మన్ రాజు . గంట శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 28-04-2026

## తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చలివేం ద్రం ఏర్పాటు



**పత్తికొండ ఏప్రిల్ 27 అఖండ భూమి న్యూస్ :** ఎండ తీవ్రత దృష్టిలో ఉంచు కొని వేసవికాలం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు దాహం తీర్చడం కోసం పత్తికొండ తాసిల్దార్ కా ర్యలయం ఆవరణలో బీసీ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో సోమవారం పత్తికొం డ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయన్న,తాసిల్దార్ హుస్సేన్ సాహెబ్లు హాజరై వారి చేతులు మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ నాయకులు శ్రీనివాసులు నా యుడు.బిసి.గౌరవ అధ్యక్షులు దండిమ ల్లికార్జున.బిసి.డివిజన్ అధ్యక్షుడు ము త్తుకూరు గోవిందు,అగ్రికల్చర్ డిపార్ట్మెం ట్,ఏఈఓ.రియాజ్ ,విశ్వనాథ్,వీఆర్వో రామాంజనేయులు,కరణంచంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## అన్నవరం సత్యదేవుడి నిత్యాన్నప్రసాదంలో గోధుమ నూక ప్రసాద వితరణలో పాల్గొన్న పాలచర్ల నాగేంద్ర చౌదరి



**ప్రత్తిపాడు ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో సోమవారం నుంచి స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు పాలచర్ల నాగేంద్ర చౌదరి దంపతులు ఉదయం ఆలయానికి చేరుకుని,దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్ కుమార్ మరియు ఈవో నల్లం సూర్య చక్రధరరావులను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం నిత్య అన్నదాన వంటశాలను పరిశీలించారు.దేవస్థానం ట్రస్ట్ బోర్డు తీర్మానం మేరకు,నేటి నుండి నిత్య అన్నదాన పథకంలో భాగంగా భక్తులకు స్వామివారి గోధుమ నూక ప్రసాదాన్ని పంపిణీ చేయడం ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఈవో నల్లం సూర్య చక్రధరరావుతో కలిసి పాలచర్ల నాగేంద్ర చౌదరి స్వయంగా భక్తులకు వడ్డించి ప్రారంభించారు.అనంతరం భక్తులతో కలిసి ఆయన దంపతులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పాలచర్ల నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ...కలియుగ ప్రత్యక్ష దైవమైన సత్యదేవుడి దివ్య కళ్యాణాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.భక్తులకు అన్న ప్రసాదంతో పాటు గోధుమ నూక ప్రసాదాన్ని కూడా అందిస్తున్నామని చెప్పారు.కళ్యాణ మహోత్సవాలను వీక్షించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలవ పందిళ్లు, చల్లని మంచినీరు, మరియు నిత్య అన్నదాన సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.సత్యదేవుడి ఆశీస్సులతో భక్తులందరూ సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.

## రేషన్ బియ్యం వృద్ధులు, వికలాంగు లకు ఇంటి వద్ద సరఫరా తక్షణమే పున రుద్ధరించాలి.బీజేపీ




**పత్తికొండ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ మండలంలో రేషన్ బియ్యం వృద్ధులకు వికలాంగులకు పం పిణీ చేయడంలో అస్తవ్యస్తంగా మారిం దని బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ గో వర్ధన్ నాయుడు.భారతీయ జనతా పా ర్టీ మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆరోపించారు.సోమవారం విలేకరుల స మావేశంలో వారు మాట్లాడుతూ ప్రభు త్వం ఆదేశాలను పట్టించుకోకుండా రేష న్ డీలర్లు వృద్ధులు,వికలాంగులకు ఇం టి వద్ద సరఫరా చేయాల్సిన బియ్యం, నిత్యావసర సరుకులను అందించడం లేదని విమర్శించారు.గత కొన్ని నెలలు గా ఇంటి వద్ద రేషన్ సరఫరా పూర్తిగా ని లిచిపోయి,లబ్దిదారులు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారని తెలిపారు.అదేవి ధంగా,ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు మీద డబ్బాలు పెట్టి తక్కువ బియ్యం ఇస్తున్నారని ఆరోపించారు.రేషన్ పంపి ణీలో సమయపాలన కూడా పాటించ డం లేదని పేర్కొన్నారు.ఇప్పటికే బీజేపీ ఆధ్వర్యంలో వృద్ధులు,వికలాంగులతో కలిసి ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చినా స మస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు వృద్ధులు,వికలాంగులకు ఇంటి వద్ద రేష న్ సరఫరా వెంటనే పునరుద్ధరించాలి ప్రతి నెల 25వ తేదీ నుండి తదుపరి నె ల1వతేదీలోపు వృద్ధులు,వికలాంగుల కు రేషన్ పంపిణీ పూర్తిచేయాలి రేషన్ షాపుల్లో ఎలక్ట్రానిక్ తూకం యంత్రాల వినియోగం తప్పనిసరి చేయాలి అక్ర మాలకు పాల్పడుతున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.పేదలకు అందాల్సిన రేషన్‌లో జరుగుతున్న అ న్యాయాన్ని బీజేపీ సహించబోదని, స మస్య పరిష్కారం కాని పక్షంలో ఆందోళ నలు చేపడతామని హెచ్చరించారు.

## డీజిల్ కోసం రోడ్డెక్కిన వినియోగదారులు



**కాట్రేనికోన ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం దొంతి కుర్రు పెట్రోల్ బంకు వద్ద వినియోగదారులు రోడ్డు ఎక్కారు. ప్రస్తుత రబీ సీజన్ కోతలు ముమ్మరంగా సాగుతున్న తరుణంలో యంత్రాలకు డీజిల్ కొరత ఉందని, రొయ్యల చెరువులకు సంబంధించి డీజిల్ అందుబాటులో లేదని సంబంధిత బాధితులు పెద్ద ఎత్తున బంకు వద్దకు చేరుకొని రోడ్డుపై ధర్నా చేశారు. దీంతో ట్రాఫిక్కు స్తంభించిపోయింది. అత్యవసర సర్వీసులు ఆగిపోయాయి. తమకు వచ్చిన సరఫరా మేరకు అమ్మకాలు చేస్తున్నామని బంకు సిబ్బంది పేర్కొంటున్నారు.

## మాచవరం, పిన్నెల్లిలోని పెట్రోల్ బంకులను తనిఖీలు చేసిన తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు

పెట్రోల్ డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి




**మాచవరం ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని పెట్రోల్ బంకుల్లో డీజిల్ పెట్రోల్ అందుబాటులోనే ఉన్నాయని ఎటువంటి కొరత లేదని మాచవరం మండలం తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశాల మేరకు మాచవరం పిన్నెల్లి గ్రామాల్లోని ఇండియన్ మరియు హెచ్పి పెట్రోల్ బంకులలో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పెట్రోల్ బంకుల్లోని రిజిస్టర్ లను స్టాక్ లను పరిశీలించారు. పెట్రోల్ డీజిల్ సరిపడా నిల్వలు ఉన్నాయని అవసరం ఉన్నవారు మాత్రమే డీజిల్ పెట్రోల్ కొనుగోలు చేయాలని ఏదో జరుగుతుంది పెట్రోల్ దొరకదేమో అన్న భయంతో ఎవరికి వారు నిలువలు పెట్టడంతోనే ఈ కృత్రిమ కొరత ఏర్పడుతుందని తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. అలాగే పెట్రోల్ బంక్ యజమానులకు తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు పలు సూచనలు జారీ చేశారు తాసిల్దార్ వెంట సివిల్ సప్లై డిటి కీర్తి సుధా స్రవంతి ఆర్ఐ ముక్కంటి ఏఎస్ఐ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఇటువంటి ఇబ్బందులు లేకుండా ఆయా పెట్రోల్ బంకుల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు తో పాటు ప్రత్యేక రెవిన్యూ అధికారులు కూడా ఏర్పాటు చేశామన్నారు

## గొలుగొండ మండలంలో పెట్రోల్ బంకుల తనిఖీలు

-ఇంధన కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ నూకరాజు ఆదేశం



**గొలుగొండ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ. పెట్రోల్, డీజిల్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో మండలంలోని ఏఎల్‌పురం, చోద్యం, ఏటిగైరంపేట ప్రాంతాల పెట్రోలు బంకుల్లో పరిస్థితులను స్థానిక తహసిల్దార్ కాకర నూకరాజు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంధన నిల్వలు, సరఫరా పరిస్థితులు, వినియోగదారులకు అందుతున్న సేవలపై ఆయన ఆరా తీశారు. అవసరమైన చోట్ల వెంటనే పెట్రోల్, డీజిల్ రప్పించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని బంకు యజమానులకు సూచించారు. డిమాండ్‌కు అనుగుణంగా నిల్వలు ఉంచాలని, వినియోగదారులకు సమయానికి ఇంధనం అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఇంధన కొరత లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తారని తెలిపారు.

## పెట్రోల్,డీజల్ కొరత లేదు,అవసరానికి మించి కొనుగోలు చేయొద్దు

తహసీల్దార్ లు పెట్రోల్ బంకులను తని ఖీ చేయండి.

ఒక్కో పెట్రోల్ బంక్ కు కస్టోడియన్ ఆఫీ సర్ ను నియమించాం.




**పత్తికొండ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** పెట్రోల్,డీజల్ కొరత లేదని ప్ర జలు ఎలాంటి ఆందోళన చెందవద్దు అ వసరానికి మించి కొనుగోలు చేయొద్దు అని పత్తికొండ రెవెన్యూ విభాగము అధి కారి,వై.మధుసూదన్ రెడ్డి అన్నారు.సో మవారం తహసీల్దార్లు,సిఎస్ డిటి లు ఎంఎఆర్ఐన్షెయూ రెవెన్యూ ఇన్స్పెక్ట ర్లుతో తదితరులతో కలిసి కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భం గా పత్తికొండ రెవెన్యూ విభాగము అధి కారి మాట్లాడుతూ స్టాక్ లేదనే వార్తల తో వాహనదారులు బంకుల వద్ద క్యూ కడుతుండటంతో,వచ్చిన స్టాక్ వచ్చిన ట్లుగంటల్లోనే అయిపోతోందని,తహసీ ల్దార్ లు పెట్రోల్ బంక్ లు తనిఖీ చేసి, పరిస్థితిని నియంత్రణలోకి తీసుకురా వాలన్నారు.క్యాన్ లు,డబ్బాల్లో నింపు కుని వెళ్లకుండా చర్యలు తీసుకోవాల న్నారు. ఒక్కో పెట్రోల్ బంక్ కు కస్టోడి యన్ ఆఫీసర్ ను నియమించామని, ఒక్క పెట్రోల్ బంక్ కూడా డ్రై ఔట్ కా కుండా చూడాలన్నారు.శాంతి భద్రతల కు భంగం కలగకుండా పెట్రోల్ బంక్ వ ద్ద పోలీస్ సిబ్బందిని కూడా నియమిం చెల చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ల ను కోరారు.ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దు.అవసరానికి మించి కొనుగో లు చేయొద్దు అని పత్తికొండ రెవెన్యూ విభాగము అధికారి విజ్ఞప్తి చేశారు. అక్ర మ నిల్వలు లేదా అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని రెవెన్యూ విభాగము అధికారి హెచ్చరించారు.

## ఏఎల్ పురంలో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ వడ్రంగి పనివాళ్ళ సంఘం ఆధ్వర్యంలో బాటసారులకు మజ్జిగ వితరణ




**గొలుగొండ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని ఏ.ఎల్.పురం గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 333వ ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ వడ్రంగి పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు, స్థానిక వ్యాపారస్తులకు మరియు దినసరి కూలీలకు సుమారు 200 లీటర్ల చల్లటి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ పెద్దలు మాట్లాడుతూ.. కాలజ్ఞానకర్త, జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధనను పురస్కరించుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భానుడి భగభగలకు తట్టుకోలేక ఇబ్బంది పడుతున్న దూర ప్రాంత ప్రయాణికులకు, శ్రామికులకు మజ్జిగ అందించి వారి దాహాన్ని తీర్చడం తమకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని వారు పేర్కొన్నారు. స్వామివారి ఆశయాలను స్మరిస్తూ ప్రతి ఏటా ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఉచితంగా మజ్జిగను సమకూర్చిన బర్నికుల అప్పారావుకు సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు బర్నికుల ప్రసాద్, ప్రెసిడెంట్ తామరపల్లి శివ, వైస్ ప్రెసిడెంట్ గోల్తి తాతాజీ, సెక్రెటరీ శ్రీశైలపు శివప్రసాద్, క్యాషియర్ బర్నికల మణికంఠ, స్పీకర్ కట్టుమళ్ళ శ్రీను మరియు ఇతర యూనియన్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు

సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్.,




**రాజమహేంద్రవరం; ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డి. నరసింహ కిషోర్ ఐ.పి.ఎస్., గారు ఈరోజు అనగా ది.27.04.2026 వ తేదీన జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. నేటి పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 25 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.

## ఇందన కొరతకు ప్రభుత్వ వైఫల్యమే కారణం.తాటిపర్తి




**యర్రగొండపాలెం,ఆర్ సి ఇంచార్జ్ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో నెలకొన్న పెట్రోల్ మరియు డీజిల్ కొరత కారణంగా ఎర్రగొండపాలెం పట్టణంలో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న నేపథ్యంలో స్పందించిన నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు.సోమవారం నాడు నియోజకవర్గంలోని పలు పెట్రోల్ బంకులను ఆయన వ్యక్తిగతంగా సందర్శించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్ కొరత ఏర్పడటానికి కూటమి ప్రభుత్వ అసమర్థతే కారణమని ఎమ్మెల్యే విమర్శించారు.సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు.పెట్రోల్ బంకుల వద్ద గంటల తరబడి వేచి ఉన్న వాహనదారులతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడారు.వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ఎర్రగొండపాలెం లాంటి ప్రాంతాల్లో రైతులు,రోజువారీ కూలీలు తమ వాహనాలకు ఇంధనం లేక పనులు ఆగిపోతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.కూటమి ప్రభుత్వ పాలనలో అత్యవసర వస్తువులైన పెట్రోల్,డీజిల్ దొరకని పరిస్థితి రావడం దురదృష్టకరమని ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలి అని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్ ను పరామర్శించిన జగ్గంపేట నియోజకవర్గం జనసేన నేతలు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు స్వర్గస్తులైనారు. వారి కుమారుడు జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ని హైదరాబాద్ లో వారి స్వగృహం నందు కలిసి భాస్కర్ రావు గారి సేవలను స్మరించుకుంటూ ఆయన లేని లోటు రాష్ట్ర రాజకీయాలలో ఎవరు తీర్చలేనిదని ఈ కష్టసమయంలలో వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని ఆ భగవంతుడను కోరుకుని జగ్గంపేట జనసేన పార్టీ తరుపున సంతాపం తెలియజేసి నాదెండ్ల భాస్కర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అంజలి ఘటించిన జగ్గంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, జనసేన జిల్లా కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, కిర్లంపూడి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు ఉలిసి అయిరాజ్ , జగ్గంపేట మండలం జనసేన యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సింగులూరి రామ్ దీపు, నీటి సంఘం అధ్యక్షులు కాకేలేటి బాబ్జి, గండేపల్లి మండల జనసేన పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆరుగల్లు రామిరెడ్డి కలిసిన వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ అధికారులకు ప్రజాప్రతినిధులకు మద్యం మీద ఉన్నంత శ్రద్ధ ఇందన సరఫరా మీద లేదు




**రాజమహేంద్రవరం; ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు రాజమండ్రి వైయస్సార్ పార్టీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు మజ్జి అప్పారావు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈరోజు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఇంధన సంక్షోభం పట్ల ప్రకటనలకే పరిమితం అవుతున్నారు తప్ప గ్రౌండ్ లెవెల్లో సమస్యలను పట్టించుకోవట్లేదు అని మజ్జి అప్పారావు అన్నారు. రాష్ట్రంలో అనేక పట్టణాలలో పెట్రోలు డీజిల్ గ్యాస్ కొరతపట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజాప్రతినిధులు పట్టించుకోవట్లేదని ప్రకటనలతోనే సరిపెడుతున్నారని అన్నారు అదే ఇలాంటి సంక్షోభం గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారి ముఖ్యమంత్రిగా ఉండగా కరోనా వల్ల అనేక వ్యవస్థలు దెబ్బతిని ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులతో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని అన్నారు అలాగే ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు మద్యం సరఫరా పట్ల ఉన్నటువంటి శ్రద్ధ ఇంధనం సరఫరా మీద లేదని అన్నారు. దీనివలన డీజిల్ పెట్రోలు గ్యాస్ అక్రమ మార్గాలలో వెళ్ళడానికి అవకాశం ఎక్కువ ఇచ్చినట్టు అవుతుందని తీవ్రంగా విమర్శించారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు సమస్యని పరిష్కరించే దిశగా చూడాలని అన్నారు. కనీసం అంబులెన్సుకైనా సరిపడా ఇంధనాన్ని సరఫరా చేయాలని కోరారు.

# ఇంధన సమస్య తో వరి ఆక్వా రంగం కుదేలు

కొరత తీర్చకపోతే ప్రజాగ్రహం తప్పదు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు

డిజిల్, పెట్రోల్ యుద్ధప్రాతిపదికన సరఫరా చేయాలని

కాకినాడ లో సీపీఐ ఆందోళన




**తూర్పుగోదావరి జిల్లా: ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** ఏపీ లో ఇందన సమస్య వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా గోదావరి జిల్లా లో డెల్టా రైతులు ఆక్వా రైతులు విల విల లాడుతున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు ఆవేదన వ్యక్తంచేశారు సోమవారం సాయంత్రం స్థానిక గోదావరి గుంట పెట్రోల్ బంకు వద్ద ఏపీలో ఇంధన సమస్య తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆందోళన నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఇంధనం దొరకక వాహనదారులు బంకుల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారని, అనేక జిల్లాల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంపై ఈ కొరత తీవ్ర ప్రభావం చూపుతోందని మధు ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాల్లో సాగు పనులు నిలిచిపోగా ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలో రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. దీనివల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయని, సామాన్యుడిపై మోయలేని భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హోటళ్లు, చిన్న పరిశ్రమలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయి ఇళ్లకు వెళ్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అధికార యంత్రాంగం కేవలం సమీక్షలకే పరిమితం కాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి భజన చేయడంలో ఉన్న శ్రద్ధ, రాష్ట్ర ప్రజల కష్టాలను తీర్చడంలో లేదని విమర్శించారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ కొరతను అత్యవసర పరిస్థితిగా గుర్తించి పరిష్కరించాలని కోరారు. రిలయన్స్ తదితర ప్రైవేట్ ఆయిల్ కంపెనీలు డీజిల్ పెట్రోల్ సరఫరా నిలిపివేసినా, కేంద్రం చోద్యం చూస్తోంది తప్ప, చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు ఇప్పటికీ గ్యాస్ కొరత తీరలేదు, బ్లాక్ లో 3వేలు, 4వేలకు సిలిండర్ అమ్ముతున్నారు, అనేక మంది చిరు వ్యాపారులు దెబ్బ తిన్నారు, హోటల్లు మూతపడ్డాయి, ఉపాధి దెబ్బ తిన్నదిలిదీనికి డీజిల్ పెట్రోల్ కొరత తోడైంది ,అటు పట్టణాలు, ఇటు గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారులి బ్లాక్ మార్కెట్ ను అరికట్టడంలో ప్రభుత్వము, యంత్రాంగం పూర్తిగా విఫలమైంది ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి, అమెరికా ఒత్తిళ్లకు లొంగకుండా అవకాశం ఉన్న అన్ని దేశాల నుండి ఆయిల్ దిగుమతులు చేసుకోవాలి రాష్ట్రంలో కొరత లేకుండా... కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆయిల్ ,వంటగ్యాస్ తీసుకురావాలిలిబ్లాక్ మార్కెట్ అరికట్టాలి, రవాణా వాహనాలతో పాటు, రైతులకు అవసరమైన ఆయిల్ సక్రమంగా అందించాలి, కార్మికుల ఉపాధిని కాపాడాలి, వ్యవసాయాన్ని రక్షించాలిని మధు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పు ఆదినారాయణ, పి సత్యనారాయణ, మహిళా సమాఖ్య అధ్యక్షులు పద్మ, ఏ ఐ వై ఎఫ్ నాయకులు సతీష్, న్ జీవన్, మహాలక్ష్మి మంగాయమ్మ తదితరులు పాల్గొన్నారు



## నాదెండ్ల మనోహర్‌కు జగ్గంపేట జనసేన నేతలు పరామర్శ

**కిర్లంపూడి, ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి,జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు పరామర్శించారు.హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి భాస్కరరావు సేవలను స్మరించికొన్నారు.రాష్ట్ర రాజకీయాల్లో ఆయన లేని లోటు తీరనదని అభిప్రాయపడ్డారు.ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.జగ్గంపేట జనసేన తరపున సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా బుదిరెడ్డి శ్రీనివాస్,ఉలిసి అయిరాజ్, సింగూలూరి రామ్ దీపు,కాకేలేటి బాబ్జి,మొగిలి గంగాధర్,ఆరుగల్లు రామిరెడ్డి పాల్గొని సంతాపం తెలియచేశారు.

# జిల్లాలో ఇంధన సరఫరా సాధారణం

# ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

అవసరానికి మించి కొనుగోళ్లు చేయవద్దు అధికారుల విజ్ఞప్తి

హెల్ప్‌లైన్: 8074661259, 1967

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

ఎస్పీ డి నరసింహా కిషోర్

జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్





**రాజమహేంద్రవరం; ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పూర్తిగా సాధారణంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఇంధన సరఫరా అంతరాయాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉండి, క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేపట్టినట్లు వెల్లడించారు.సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ డి నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ క్షితిజ్ ఆదిత్య శర్మ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఇంధన నిల్వలు, సరఫరా పరిస్థితిపై వివరాలు వెల్లడించారు.జిల్లాలో మొత్తం 200 పెట్రోల్ బంకులు ఉండగా, వాటిలో 177 ప్రభుత్వ రంగానికి, 23 ప్రైవేట్ రంగానికి చెందినవని తెలిపారు. ప్రస్తుతం 17 బంకుల్లో తాత్కాలికంగా స్టాక్ అయిపోయినప్పటికీ, సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో 1219 కిలోలీటర్ల పెట్రోల్, 1032 కిలోలీటర్ల డీజిల్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. రోజువారీగా సుమారు 477 కిలోలీటర్ల పెట్రోల్, 577 కిలోలీటర్ల డీజిల్ వినియోగం జరుగుతోందని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్న రద్దీకి ప్రధాన కారణం భయాందోళనలతో అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయడమేనని అధికారులు తెలిపారు. కొందరు నిల్వ చేసుకునే ప్రయత్నాలు చేయడం వల్ల కొద్ది బంకుల్లో తాత్కాలిక ఇబ్బందులు ఏర్పడ్డాయని స్పష్టం చేశారు.. డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు అదనపు సరఫరాలు అందించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా రైతులు, వరి కోత యంత్రాలు మరియు వ్యవసాయ అవసరాలకు డీజిల్ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. మీడియా వారు ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం కృషి చేయాలని కోరారు. జిల్లా యంత్రాంగం తరపున తహసీల్దార్లు, పౌర సరఫరాల శాఖ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు. డ్రమ్ములు, ప్లాస్టిక్ కంటైనర్లలో అధికంగా ఇంధనం విక్రయించకుండా బంక్ యజమానులకు సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. వినియోగదారులు తమకు కేటాయించిన అవుట్‌లెట్లలోనే ఇంధనం పొందాలని సూచించారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని, అవసరానికి మించి ఇంధనం కొనుగోలు చేయకుండా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటే జిల్లా హెల్ప్‌లైన్ నెంబర్ 8074661259ను సంప్రదించాలని, రాష్ట్ర స్థాయిలో 1967 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని తెలిపారు. రాబోయే రెండు మూడు రోజుల్లో పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గూగుల్ భారీ పెట్టుబడి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోసింది : ప్రత్తిపాటి

అతిపెద్ద విదేశీ పెట్టుబడి ఆకర్షణలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల పాత్ర, కృషి మాటల్లో చెప్పలేనిది.

రూ.1.35 లక్షల కోట్ల విదేశీ పెట్టుబడితో రాష్ట్రానికి భారీ ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాలు



**చిలకలూరిపేట ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్ ):** పెట్టుబడిదారులు, దిగ్గజ పారిశ్రామికవేత్తలను రాష్ట్రంవైపు మళ్లించడం వెనకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ల పాత్ర, కృషి మాటల్లో వర్ణించలేనిది. ఏపీ ప్రభుత్వ సులభతర వాణిజ్య విధానాలు, ఇండస్ట్రియల్ పాలసీలు అంతర్జాతీయ పారిశ్రామిక వర్గాల దృష్టిని విశేషంగా ఆకర్షించడంలోనూ వారిరువురి పనితీరు అద్భుతం. వారు సాధించిన అతిపెద్ద విదేశీ పెట్టుబడి అయిన గూగుల్ .. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపరి పోసిందనే చెప్పాలి. నేడు ముఖ్యమంత్రి చేసేది గూగుల్ సంస్థ శంకుస్థాపన కాదు... రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి నూతన ప్రతిష్టాపన.దేశంలోని పలు ప్రధాన రాష్ట్రాల కంటే వేగంగా ఏపీ నాయకత్వం సకాలంలో స్పందించినందునే రాష్ట్రానికి అతిపెద్ద భారీ విదేశీ పెట్టుబడి వచ్చింది. గూగుల్ సంస్థ రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడితో రాష్ట్రానికి భారీ ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాలు చేకూరనున్నాయి. ఈ పెట్టుబడి గ్రౌండింగ్ తో వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర ప్రాంతం భవిష్యత్ లో ప్రపంచ ఏఐ గ్లోబల్ హబ్ గా మార్చే దిశగా తొలి అడుగు పడనుంది. ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షల సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి ఏఐ నైపుణ్యాలపై అవగాహన ఏర్పడుతుంది. అదేవిధంగా సబ్ మెరైన్ కేబుల్ కనెక్టివిటీ ద్వారా రాష్ట్రానికి అంతర్జాతీయ సమాజంతో ధృఢమైన అనుసంధానం ఏర్పడుతుంది. హైస్పీడ్ ఫైబర్ నెట్ వర్క్ తో విశాఖ నగరం ఏఐ సాంకేతికతకే ప్రపంచ డెస్టినేషన్ గా మారుతుంది.

**ఉత్తరాంధ్రఅభివృద్ధికి అదనపు బలం....**

గూగుల్ పెట్టుబడి సాధనలో కూటమి ప్రభుత్వం చూపిన విజన్ పట్ల ప్రపంచ పారిశ్రామిక వర్గాలే విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. విశాఖ నగరానికి ఉన్న భౌగోళిక ప్రాధాన్యతలు పారిశ్రామిక వర్గాల్ని విశేషంగా ఆకర్షిస్తూ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి అదనపు బలంగా మారుతున్నాయి. పారిశ్రామికవేత్తల అంతరంగంతో, రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా ప్రభుత్వం వారికి తగిన ప్రోత్సాహకాలు, రాయితీలు అందించడం నిజంగా చాలా గొప్ప పరిణామమనే చెప్పాలి. ప్రపంచం గర్వించే గూగుల్ కు ప్రభుత్వం కేటాయించిన 600 ఎకరాల భూమి, విద్యుత్, నీటి వనరులతో రాష్ట్రానికి వివిధ మార్గాల్లో ఒనగూరే ప్రయోజనాలు అపారమైనవి. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి అడ్డుపడే దుష్ట రాజకీయవాదులకు ముఖ్యమంత్రి ఆలోచనల యొక్క అర్థం ఎప్పటికీ బోధపడదు. గూగుల్ ఏర్పాటు చేసే 1 గిగావాట్ ఏఐ డేటా సెంటర్ తో రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు పెరగడమే కాక, మౌలిక సదుపాయాలు వృద్ధి చెంది, రాష్ట్రాన్ని ప్రపంచానికి అనుసంధానించే గ్లోబల్ కనెక్టివిటీకి మార్గం సుగమం అవుతుంది." అని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రత్యేక హోదా కోసం మాట్లాడే దమ్మున్న

# ఎమ్మెల్యే , ఎంపి లు ఆంధ్రప్రదేశ్ లో లేకపోవటం సిగ్గుచేటు

ప్రత్యేక హోదా – విభజన హామీలు సాధన కోసం చట్ట సభల్లో ప్రశ్నించని ఎమ్మెల్యే, ఎంపి లు కన్నా వీధి శునకాలు మిన్న ..

పౌరుషం , సిగ్గు సెరం లేని నేతలను చట్ట సభలకు ఎన్నుకున్న నియోజకవర్గాల ప్రజల భవిష్యత్ కు ఎవరు హామీ !

ఆంధ్రప్రదేశ్ కు జరుగుతున్న ద్రోహం కార్పొరేట్ మీడియా కు కనపడక పోవటం సిగ్గుమాలిన చర్య కాదా !

అమరావతి కోసం వ్రాస్తున్న వార్త కదనాలు ప్రత్యేక హోదా, విభజన హామీల కోసం ఎందుకు వ్రాయటం లేదో చెప్పగలరా !

మేడా శ్రీనివాస్ , సూటి ప్రశ్న ,

రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..



రాజమహేంద్రవరం **ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** ఇదే తరహాలో కార్పొరేట్ మీడియా వార్తలను నడిపిస్తే భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ నుండి తరిమించుకునే రోజులు తద్యం అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఘాటుగా హెచ్చిరించారు .. ఆంధ్రప్రదేశ్ కు చట్ట బద్ధమైన హామీ అయిన ప్రత్యేక హోదా , విభజన హామీల కోసం ప్రధాన వ్యాపార రాజకీయ పార్టీల నుండి మాట్లాడే దమ్మున్న నేతలు ఏ ఒక్కరు లేరా ! ఎవరికి భయపడుతున్నారు . ఏ సొంత బలహీనతలకు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను , ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టేస్తున్నారో చెప్పే ధైర్యం, దమ్ము ఆ వ్యాపార పార్టీ నేతలకు లకు వుందా ! ప్రత్యేక హోదా , విభజన హామీలును సాధిస్తే ఆంధ్ర రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ వుంటుందనే కనీస జ్ఞానం ఈ నేతలకు లేకపోయిందా ! ఆంధ్ర రాష్ట్రాన్ని ఇంత ఘోరంగా మోసం చేస్తున్న ప్రస్తుత స్వపక్ష , విపక్ష నేతలను తమిళనాడు , తెలంగాణా రాష్ట్రాల్లో అయితే ఉరికిద్దురన్నారు . స్వరాష్ట్ర ప్రజలను ఇంత పచ్చిగా దగా చేస్తున్న వీరికి ఆంధ్రప్రదేశ్ రాజధాని కోసం మాట్లాడే అర్హత ఉందా ! వీరి అనుభవాలు రాష్ట్ర భవిష్యత్ ను , ఖజానాన్ని దోచుకోవటానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయి . అమాయక ఆంధ్రులను మాయ మాటలతో నిత్యం మోసం చేస్తున్నారు . ఎన్నికల్లో యాచకులుగా మారిస్తున్నారు . వారి శ్రమను , ఆత్మగౌరవాన్ని నటనతో దోచుకుంటున్నారు . ఈ ప్రధాన రాజకీయ పార్టిల్లో ఏ ఒక్కరైనా ప్రజా నేతను అని చెప్పుకునే దమ్ము ధైర్యం వుందా అని ఆయన సూటిగా అడిగారు . ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అయిన ప్రత్యేక హోదా – విభజన హామీలను విస్మరిస్తు చట్ట సభలకు హాజరై జీతాలు తీసుకోవటానికి ఈ ప్రధాన వ్యాపార రాజకీయ పార్టీల నేతలకు సిగ్గు సెరం లేదా ! అన్నారు . వీధి శునకాలు సైతం ఒకసారి తిండి పెట్టిన వారి పట్ల అమితమైన విశ్వాసం చూపుతాయి . అలాంటిది వీళ్ళ జీవితాలకు ఒక గౌరవ స్థానం , ఖరీదైన ఉపాధి , ఒక రకమైన ఉన్నత శ్రేణి ప్రోటోకాల్ సౌకర్యాలు , ఒక గొప్ప కుటుంబ జీవనం కల్పించిన ఓటర్ల కోసం, ఆంధ్రరాష్ట్ర భవిష్యత్ , భద్రత కోసం, ఆత్మగౌరవం కోసం ఈ ఎమ్మెల్యే, ఎంపి లు ఏమి చేస్తున్నారు . ఆ వీధి శునకాలకు ఉన్నటువంటి విశ్వాసం కూడా ఈ ప్రజా ప్రతినిధులకు లేకపోతుందన్నారు . అప్పులుతో ఆంధ్ర రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలకులు రాష్ట్రానికి రావాల్సిన చట్టభద్దమైన హక్కు కోసం ఎందుకు ప్రశ్నించ లేకపోతున్నారు . ఆంధ్రరాష్ట్రం లో ప్రతి ఇంటి నుండి కదిలి ప్రత్యేక హోదా , విభజన హామీల సాధన కోసం ఉద్యమించిన చరిత్ర ఆంధ్రులది . మీ రాజకీయ అవసరాలకు హోదా హక్కును తాకట్టు పెట్టే హొక్కు మీకు ఎవరు ఇచ్చారు . ఆంధ్రరాష్ట్ర భవిష్యత్ ను ఒక కుట్ర పూరిత పథకం ప్రకారం మరో 100 ఏళ్ళ, 1000 ఏళ్ల పాటు భవిష్యత్ లేకుండా పాచ్చాత్యా దేశ కార్పొరేట్ శక్తులు , ఢిల్లీ కేంద్ర పె(గె)ద్దలు మన ఆంధ్ర రాష్ట్రం పై విషం చిమ్ముతున్నారు . ఆంధ్రరాష్ట్రంలో సంపన్న వర్గాలకు చెందిన రాజకీయ పార్టిల కనుసైగలో రాజకీయాలను శాసించే దిశగా ఆ శక్తుల దుచ్చర్యలకు వంత పాడుతున్నారు . ఆంధ్ర రాష్ట్రాన్ని వారి వారి ముని మనువలు సైతం పాలించే దిశగా ఇప్పటి నుండే పాచికలు రచిస్తున్నారు. ప్రత్యేక హోదా – విభజన హామీలను ప్రశ్నించలేని ఎమ్మెల్యే , ఎంపి ల ఇండ్లను ముట్టడించే పరిస్థితులు ఏర్పడతాయని ఆయన ఘాటుగా స్పందించారు . ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆత్మగౌరవంతో సమానమైన ప్రత్యేక హోదా – విభజన హామీల కోసం చట్ట సభల్లో ప్రశ్నించ లేని దిక్కుమాలిన బ్రతుకులు నేడు ప్రజా నేతలుగా చలామణి అవుతున్న కార్పొరేట్ వ్యాపార రాజకీయ పార్టిల నేతలవి అన్నారు . ఆంధ్రప్రదేశ్ నేతలకు సిగ్గు సెరం లేదు . ఆంధ్ర రాష్ట్ర నేతలు స్వరాష్ట్ర ప్రజలను మోసం చేస్తుంటారు అని ఉత్తరాది రాష్ట్రాల్లో ఉదాహరణలుగా చెప్పుకుంటున్నారు . గెలిపించామో , గెలిచారో తెలియదు గాని మా ఆంధ్రుల భవిష్యత్ కు ఎవరు భరోసా అంటు ప్రజలు ఆర్త నాదాలు పెడుతున్నారు . ఆంధ్రప్రదేశ్ కు జరుగుతున్న ద్రోహం కార్పొరేట్ మీడియాకు కనపడక పోవటం దురదృష్టం అని , అమరావతి కి అన్యాయం జరిగింది అని పెద్ద పెద్ద హెడ్డింగ్ లు పెట్టి వ్రాస్తున్న కార్పొరేట్ మీడియా కు ప్రత్యేక హోదా విభజన హామీలకు జరుగుతున్న విద్రోహ చర్య కనపడటం లేదా ! అన్నారు . పార్లమెంట్ , అసెంబ్లీ సీట్ల పెంపు పై ప్రవేశపెట్టిన పునర్విభజన బిల్లు ను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్రంగా వ్యతిరేకస్తుంటే ఆంధ్రప్రదేశ్ లో గల కార్పొరేట్ రాజకీయ పార్టిలు మోదీకి చెక్క భజన చేస్తున్నారు . ఆంధ్రప్రదేశ్ కు రాష్ట్ర విభజన సందర్భంగా వున్న ప్రత్యేక హోదా విభజన హామీలు వంటివి తమిళనాడు రాష్ట్రానికి వుండి వుంటే ఆ రాష్ట్ర ప్రజలు రాజకీయాలకు అతీతంగా ముక్తకంఠంతో కేంద్రం మెడలు వంచుదురు. ఆంధ్రప్రదేశ్ నేతలు వలే మోదీ కి బాంచన్ అంటు రాష్ట్రానికి ద్రోహం జరిగితే మరో నేపాల్ ఘటన వలే ఎమ్మెల్యే, ఎంపి లను ఊరుకులు పెట్టుద్దురని విశ్లేషకులు బావిస్తున్నారని ఆయన అభిప్రాయం వ్యక్త పరిచారు . ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా – రాయితీలతో కూడిన విభజన హామీలు సాధన ఆంధ్రులకు ఆత్మగౌరవం , ఆంధ్రుల భవిష్యత్ అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి . రాష్ట్ర ప్రయోజనాల కోసం , ప్రత్యేక హోదా, విభజన హామీల కోసం పార్లమెంట్ లో ప్రశ్నించని ఎంపి లను ఆంధ్రుల చేత తరిమించుకునే రోజులు ముందున్నాయని , కార్పొరేట్ మీడియా ఆంధ్రరాష్ట్ర భవిష్యత్ ను సొంత వ్యాపారంగా మార్చుకునే ప్రయోజనాలను వదులుకోక పోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ హెచ్చిరించారు ..

**సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు ..**

ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ తిరుపతి వెంకట రవి , డి వి రమణమూర్తి , దుడ్డే సురేష్, వర్ధనపు శరత్ కుమార్ , సిమ్మా దుర్గారావు , దుడ్డే త్రినాద్ , కారుమూరి యుగంధర్ , కారుమూరి శిరీషా , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా , మేడిచర్ల శ్రీనివాసరావు , వాడపల్లి జ్యోతిష్ , బత్తెన శివన్నారాయణ , మాసా సుభద్ర , మాసా బాబి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు ..




## ఉమ్మడి జిల్లాల ఇందిరమ్మ ఇండ్ల, టు బిహెచ్ కె పథకాలు సామాన్య ప్రజల జీవితంలో మార్పులపై సమగ్ర చర్చ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్‌లోని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ భవనంలో సోమవారం నిర్వహించిన కీలక సమీక్ష సమావేశంలో రెవెన్యూ మరియు హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్కె హౌసింగ్ పథకాల పురోగతిపై సమగ్ర చర్చ జరిగింది. సమావేశంలో షబ్బీర్ అలీ గారు పథకాల అమలు వేగవంతం చేయడం, అర్హులైన పేదలకు గృహాలు సమయానికి అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ముఖ్యంగా లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చూడాలని ఆయన దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడంలో కట్టుబడి ఉందని, ఇందిరమ్మ ఇండ్లు మరియు 2 బిహెచ్కె పథకాలు సామాన్య ప్రజల జీవితాల్లో గొప్ప మార్పును తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి , సుదర్శన్ రెడ్డి , సంబంధిత ఎమ్మెల్యేలు, హౌసింగ్ ఎండీ గౌతమ్ , నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్‌డీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల కొరతపై ఇన్చార్జి డిఈఓ వినతి

– విద్యా వాలంటీర్లను కేటాయించాలి

– జనగామ గ్రామ సర్పంచ్



– **కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంలోని జనగామ గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 9వ, 10వ తరగతులకు సరిపడా ఉపాధ్యాయులు లేని కారణంగా వెంటనే టీచర్లు, విద్యా వాలంటీర్లను కేటాయించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మట్ట శ్రీనివాస్ ప్రజా ప్రతినిధులతో కలిసి డి.ఇ.ఓ. కార్యాలయ ఏడి శ్రీనివాస్ కు సోమవారం వినతి పత్రం సమర్పించారు. విద్యార్థుల విద్యాభ్యాసం దెబ్బతినకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మట్ట శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కప్పేరా రవీందర్ రెడ్డి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ బోధస్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో దత్తత సహాయ కేంద్రం ప్రారంభం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** ఏప్రిల్ 27, 2026: ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఈరోజు అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు వారి చేతుల మీదుగా దత్తత సహాయ కేంద్రం ప్రారంభించబడింది. దత్తత ప్రక్రియలు, చట్టపరమైన నిబంధనలు, అవసరమైన పత్రాలు మరియు కౌన్సెలింగ్‌పై పౌరులకు మార్గదర్శకత్వం అందించడం ఈ సహాయ కేంద్రం ఉద్దేశం. దత్తత కోరుకునే తల్లిదండ్రులు, కుటుంబాలకు ఇది ఉపయోగపడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి (డి డబ్ల్యు ఓ), జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ), శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 99 రోజుల పాలన కార్యక్రమంలో బాలల సంక్షేమ సేవలను బలోపేతం చేయడానికి, దత్తత సేవల్లో పారదర్శకత తీసుకురావడానికి ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు.

# నేడు ముక్త్యాల రాజా గారి వర్ధంతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం వేల ఎకరాలు భూమి దానం, ఆరోజుల్లోనే లక్షలాది రూపాయలు ప్రాజెక్టు కోసం సహాయం చేసి, ప్రాజెక్టు నిర్మాణానికి కీలకపాత్ర వహించిన రాజా వారికి ఘన నివాళులు. పల్నాడు ప్రజలందరు రాజా గారికి ఋణపడి ఉంటాము. మిమ్మల్ని శాశ్వతంగా హృదయంలో దేవునిగా కొలుస్తాము. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంకు మూలం ఏ మహానుభావుడో తెలుసుకోవాలని ఉందా?అయితే ఒక్క నిమిషం ఈ ఆర్టికల్ చదవండి. ఈ క్రింది ఫోటోలోని పుణ్యమూర్తిని రోజు స్మరించుకోండి, వారి చిత్రపటానికి రోజూ నమస్కరించండి, కొంచెం కష్టపడి అయినా ఓపికగా వారి చరిత్ర చదవండి. ఎందుకంటే ఆయన మహానుభావుడు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా నల్లగొండ, గుంటూరు, ఖమ్మం, కృష్ణా జిల్లాల లో మనం ఈ రోజు సుభిక్షం గా పాడి పంటల తో ఉన్నామంటే వారే కారణం,వంశ పరం పర్యంగా వచ్చిన రాజరికంతో తృప్తి చెందలేదు. ప్రజలకు పది కాలాలు ఉపయోగపడాలన్న సదుద్దేశంతో, తన సొంత ఖర్చులతో వూరు వూరు తిరిగి రైతులను చైతన్యం చేసి కృష్ణా ఫార్మర్స్ సొసైటీ ని స్థాపించి నాగార్జున సాగర్ వద్ద( నంది కొండ వద్ద ) ఆనకట్ట కడితే బహుళార్ధసాధకంకా ఉపయోగపడి ఆనీటితో పంటలు పండించుకుని కరువులు దూరం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి అయి తెలుగునేల అన్నపూర్ణగా, భారత దేశ ధాన్యగారంగా మారుతుందని తలంచి, అనకట్టలు ఆధునిక దేవాలయాలని భావించి బ్రిటీష్ ప్రభుత్వానికి నివేదించి నాగార్జున సాగర్ నిర్మాణం పై పాలకుల దృష్టి పడేలా చేశారు. ఈలోగా దేశానికి స్వాతంత్ర్యం రావడంతో, కేంద్ర ప్రభుత్వం వద్దకు రైతులను పెద్ద సంఖ్యలో తీసుకెళ్లి గాంధీజీ గారికి నాటి ప్రధాని జవాహర్లాల్ నెహ్రు, పటేల్ దృష్టికి తీసుకెళ్లడంతో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్ట్ పరిశీలనకై ఒక ఖోస్లా కమిటీని నియమించింది. ఆనాడు కీకరణ్యంగా ఉన్న ప్రాజెక్ట్ ప్రదేశానికి తన సొంత ఖర్చులతో విజయవాడ నుండి దారి నిర్మించి వారికి ఆప్రదేశాన్ని, అక్కడి కృష్ణమ్మ జల సిరిని చూపి ఆ కమిటీని ఒప్పించి ప్రధాని జవాహర్లాల్ నెహ్రు గారితో 1955లో నాగార్జునసాగర్ నిర్మాణానికి పునాది రాయి వేయించి పూర్తి అయ్యే వరకు పర్యవేక్షించి దేశం లోని ఓ పెద్ద బహుళార్ధక ప్రాజెక్ట్ ను నిర్మింప జేసిన మహానుభావుడు. వారి దాన గుణానికి, ప్రాజెక్టు కోసం చేసిన కృషి కి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పక్కనే వారి విగ్రహం ఏర్పాటు చేసి శాశ్వత యశోకీర్తి పొందిన వారిని నేటికీ గౌరవించుకుంటున్నాము . ఈ నాలుగు జిల్లాలో ప్రజలు ఈరోజు అన్నం తింటున్నారంటే ఆమహాను భావుని చలవే, ఆ మహాను భావుడే గౌరవ శ్రీ శ్రీ రాజా వాసిరెడ్డి గోపాలక్రిష్ణ మహేశ్వర ప్రసాద్, జగ్గయ్యపేట వద్ద గల ముక్త్యాల సంస్థనాధీశుడు, మనందరి దేవుడు మనం తినే ప్రతి మెతుకులో వీరిని స్మరించుకోవాలి, వీరి గాధ పిల్లలకు చెప్పండి, మిత్రులతో పంచుకోండి. 1972 లో స్వర్గస్థులైన శ్రీ శ్రీ రాజావాసిరెడ్డి గోపాలక్రిష్ణ మహేశ్వర ప్రసాద్ కి ఇవే మన నివాళులు జోహార్ రాజా గారూ..జోహార్.

## సిఎస్సిల ద్వారా ప్రభుత్వ సేవలు సకాలంలో అందించాలి



**చెరుకుపల్లి, ఏప్రిల్ 27 ( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్ రాంబాబు అఖండ భూమి న్యూస్ ) :** ప్రభుత్వ సేవలను సమయానుకూలంగా ప్రజలకు అందించడంలో సీఎస్సిలు కీలక పాత్ర పోషించాలని మండల పరిషత అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) షేక్ మహబూబ్ సుభాని అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో కేజీవై శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు. సీఎస్సిల సమర్థవంతమైన నిర్వహణ, సేవల విస్తరణ, గ్రామీణ ప్రజలకు మెరుగైన సేవల అందించడం, శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని కార్యాచరణలో అమలు చేయడం, ప్రభుత్వ పథకాల అమలు, డిజిటల్ సేవల వినియోగం, వేగవంతమైన సేవల అందుబాటు, గ్రామాభివృద్ధిలో సీఎస్సిల భాగస్వామ్యం వంటి అంశాలపై అధికారులు వివరించారు. కార్యక్రమంలో పంచాయితీ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సీఎస్సిలు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత ద్వారా మానవీయ విలువలు నేర్చుకోవాలి





**చెరుకుపల్లి, ఏప్రిల్ 27 ( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్ రాంబాబు,అఖండ భూమి న్యూస్) :** మానవ మనుగడ, సమాజంలో సత్ప్రవర్తన, తోటి వారికి సహాయం, ప్రకృతిలోని ప్రతి ప్రాణి పట్ల ప్రేమ, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవడం, ముఖ్యంగా ప్రకృతి సంరక్షణ వంటి విషయాలు భగవద్గీత ద్వారానే నేర్చుకోవచ్చని భగవద్గీత వక్త చిలుకోటి లక్ష్మీనారాయణ తెలిపారు. బాలల వేసవి భగవద్గీత శిక్షణా తరగతులు మండల కేంద్రమైన చెరుకుపల్లి కాపుల బజారు రాముల వారి మందిరం, సంత బజారు ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో రెండో రోజు శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఆసక్తి చూపిన విద్యార్థులకు మే 17 వరకు ఈ తరగతులు నిర్వహిస్తామని నిర్వాహకులు ఉప్పు సాంబశివరావు తెలిపారు. తరగతుల అనంతరం ప్రతిభా పరీక్ష నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

అఖండ భూమి

మంగళవారం 28-04-2026

## తేర్నేకల్ గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి... సిపిఎం



**దేవనకొండ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** తెర్నేకల్ గ్రామంలో గత మూడు నెలల గా తేర్ బజార్ నుండి రామస్వామి కాలనీ వరకు తీవ్రంగా మంచినీటి సమస్య ఉందని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామంలోని రెండవ సచివాలయం ముందు మహిళలు, ఆయాకాలనీవాసులు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం నాడు తెర్నేకల్ గ్రామంలోని రెండవ సచివాలయం ముందు తాగునీటి సమస్య పరిష్కారంలో విఫలమైన గ్రామపంచాయతీ, సచివాలయాధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు నిరసనకు దిగారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మహబూబ్ బాషా మాట్లాడుతూ ఒకటి మరియు రెండో వార్డుల్లో దాదాపు 200 పైబడిన ఇళ్లకు తాగునీటి సరఫరా గత మూడు నెలలుగా సరిగ్గా లేదని అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేస్తున్న నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు మండు వేసవిలో తాగునీటి పరిష్కారంలో అధికారం నిర్లక్ష్యం పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు తేరు బజార్ నుండి రామమ్మ కాలనీ వరకు తాగు నీటి సమస్య వెంటనే పరిష్కారం చేయకపోతే సచివాలయానికి తాళం వేసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు అనంతరం సచివాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుధాకర్ నాగేంద్ర ఆయా కాలనీవాసులు శేషు, ఈశ్వరమ్మ, లింగమ్మ, తిప్పమ్మ, ఆలవ దొడ్డమ్మ, పార్వతి, కృష్ణవేణి, లక్ష్మీ ,కవులమ్మ, శివమ్మ ,వెంకటలక్ష్మి, హనుమంతమ్మ రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## రహదారి లేక అటవీ మార్గంలోనే ప్రసవం



**జి.మాడుగుల, ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని పెదలోచలి పంచాయతీ, ఇందుగుల గ్రామంలో రహదారి సదుపాయం లేక గర్భిణిని డోలిలో తరలిస్తుండగా అటవీ మార్గంలోనే ప్రసవం జరిగిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన ఎస్. దేవికి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 సేవలకు సమాచారం అందించారు. గ్రామం నుంచి డోలిలో తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో, ఈదులగరువు వరకు వచ్చిన 108 సిబ్బంది అక్కడి నుంచి సుమారు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి అటవీ ప్రాంతంలోనే సుఖ ప్రసవం నిర్వహించారు. అనంతరం వితల్లీబిడ్డలను డోలిలో మోసుకుంటూ అంబులెన్స్ వరకు తీసుకువచ్చి జి.మాడుగుల ఆసుపత్రికి తరలించారు. ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇదిలా ఉండగా ఇందుగుల గ్రామానికి సరైన రహదారి లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోగులు, గర్భిణులను తరలించేందుకు అవస్థలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. నిత్యవసరాలు గృహ నిర్మాణ సామాగ్రిని తరలించేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి రహదారి సదుపాయం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మాచారెడ్డి లో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** మాచారెడ్డి మండలంలో గ్రామ గ్రామాన ఎగిరిన గులాబీ జెండా. 26సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంధర్భంగా మాచారెడ్డి మండల కేంద్రంలో గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జెండాలు ఎగురవేసి కెసిఆర్ కేటీఆర్.గంపగోవర్ధన్ కి అనుకులంగ నినాదాలు చేసారు. మాచారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు పగడాల బాలచంద్రం గజ్యానాయక్ తాండ పార్టీ ఆధ్యక్షులు తోకల కిషన్ వీరి ఆధ్వర్యంలో పార్టీ జెండాలు ఎగురవేసి పార్టీ ఆవీర్బావ వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చూసి పార్టి నాయకుల సిద్దాంతాలు నచ్చక బిఆర్ఎస్ పార్టీ లో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ బిఆర్ఎస్ పార్టిలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ హంజినాయక్. అబ్దుల్ ఖాన్. భుక్య బాస్కర్. అజీజ్. గఫార్. వార్డు మెంబర్ స్వామి. ఎజాజ్.అంజయ్య.పడకంటి నర్సింలు. జెసిబి దేవరాజు. మాజీ సర్పంచ్ అంబటి నారాయణ.బూస దేవరాజు. మాజీ ఎంపిటీసి బూస శ్రీను. ఏవి.రాంరెడ్డి ఎడపల్లి శ్రీనివాస్. మల్లేష్ యాదవ్. జైనుల్. దయకర్ రావు.రాజెశ్వర్ రావు. రమెష్. మాజీ సర్పంచ్ సుదర్శన్ గౌడ్.తదితరులు పాల్గొన్నారు.

## వరి కోత మిషన్లకు రోజూ 70 లీటర్ల డీజిల్- ఏవో సుధామాధురి

రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు




**కిర్లంపూడి, ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి మండలంలో మొత్తం 10,843 ఎకరాల వరి సాగు విస్తీర్ణం ఉండగా ఇప్పటివరకు సుమారు 6,400 ఎకరాల (సుమారు 60 శాతం) వరి కోతలు పూర్తయ్యాయని కిర్లంపూడి వ్యవసాయ శాఖాధికారిణి నాగం సుధా మాధురి తెలిపారు.మిగిలిన 40 శాతం విస్తీర్ణంలో వరి కోతలు ప్రస్తుతం కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు.వరి కోత మిషన్ల ద్వారా కోతలు చేయించుకునే రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆమె సూచించారు.ప్రతి గ్రామానికి ట్యాగ్ చేసిన బంకుల ద్వారా కూపన్ విధానంలో డీజిల్ సరఫరా చేయబడుతోందని తెలిపారు.ఒక వరి కోత మిషన్‌కు రోజుకు 70 లీటర్ల డీజిల్ కూపన్ ద్వారా అందించబడుతుందని,ఈ కూపన్ అదే రోజుకు మాత్రమే చెల్లుబాటు అవుతుందని ఆమె స్పష్టం చేశారు.గ్రామ స్థాయి వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ ప్రక్రియను సమన్వయం చేస్తున్నట్లు ఆమె రైతులకు తెలియజేశారు.

## పెనికేరులో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్



**ఆలమూరు,ఏప్రియల్ 27(అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం పెనికేరు గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న యువ నాయకులు బండారు సంజీవ్.ఆయన వెంట ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## ఆదివాసులు సాగు చేటున్న పోడు భూములకు పట్టాలివ్వాలని(ఐటీడిఏ)

కార్యాలయం ముందు ధర్న

గ్రామీణ పేదల సంఘం చేస్తున్న న్యాయమైన పోరాటానికి,

ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ(ఓపీడిఆర్)సంపూర్ణ మద్దతు






**బెల్లంపల్లి ఏప్రిల్ 27(అఖండ భూమి న్యూస్):**ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఉట్నూరు మండలంలోని ఐటిడిఏ కార్యాలయం ఎదుట గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం ఏపీవోజాదవ్ వసంతరావుకు అందజేశారు.ఈ సందర్భంగా గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వెంకటాద్రి లు మాట్లాడుతూ...అభివృద్ధి పేరుతో పర్యావరణ పేరుతో అడవుల సంరక్షణ పేరుతో హరితహారం పేరుతో గిరిజనుల భూములలో మొక్కలు నాటడం కందకాలు తవ్వడం వంటి చర్యలతో పోడు రైతులవారి సాగు భూముల నుండి తరిమి వేయడానికి ప్రయత్నిస్తున్నరన్నారు.1/70 గిరిజన చట్టం కాని 2006 నాటి అడవి హక్కు చట్టం ఏవి అమలుకు నోచుకోవడం లేదు సరి కదా ప్రతి సంవత్సరం పోడు వ్యవసాయం చేసే గిరిజనులపై ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వ పోలీస్ బలగాలుల దాడులతోనే వారికి తొలకరి ప్రారంభమవుతున్నదన్నారు.ప్రతి సంవత్సరం దినదిన గండంగా నడుస్తున్నదన్నారు.దానితోపాటు ఏజెన్సీ ప్రాంతంలో కొన్నిచోట్ల టైగర్ జోన్ నిర్మించేపేరుతో అడవి దావునఉన్న అనేక గ్రామాల ప్రజలను ప్రభుత్వాలు అనేక ఎత్తుగడులతో మోసగించి మభ్యపెట్టి గ్రామాలను ఖాళీ చేయించి ప్రజలను రోడ్డునపడేసి పెద్ద పులులకు వసతి కల్పించాలని చూస్తున్నాయన్నారు.దానితో పాటు పట్టాదారు పాసు పుస్తకాలు కలిగివున్న కూడా గతంలో రైతుబంధు క్రాప్ లోను వచ్చినా కూడా 30సంవత్సరాల పైగా సాగుచేస్తున్న భూముల నుండి సైతం గిరిజనులను ఖాళీ చేస్తున్నారన్నారు. 1/70 గిరిజన చట్టం ప్రకారం కోర్టులో గిరిజనులకు అనుకూలంగా జడ్జిమెంట్ అయిన భూముల విషయంలో పంచ నామాలు చేసిఆభూములను గిరిజనులకు అప్పచెప్పవలసిన రెవెన్యూ శాఖ వారు సంవత్సరాల తరబడి ఏచర్యలు తీసుకోవడం లేదన్నారు. వారితోపాటు కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని గిరిజనులకు త్రీఫేస్ విద్యుత్ ఇందిరమ్మ ఇల్లు రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు కుటికెల శంకర్ ఉపాధ్యక్షులు సిడం ధర్మం,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య ఉపాధ్యక్షులు ఎనుముల నరసయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సంధ్యారాణి,జిల్లా నాయకులు బోడా కిషన్,రాజమౌళి,మల్లేష్ గౌడ్,ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డివస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వాగ్మారీ సంబాజీ,గణేష్, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సోయం జుగాధిరావు,జగిత్యాల జిల్లా అధ్యక్షులు గోపి చంద్రయ్య,మామిడి నాగరాజు, దుర్గం మల్లేష్,దుర్గం మున్నయ్య, దర్శనాల మల్లేష్,బాలసాని మల్లేష్ గౌడ్, వేద్మా నాగరావు కుద్మేత భగవంతరావు, గుడి కందుల రవి,సీట్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారని,అంబాల మహేందర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ తెలిపారు...

## సింగరేణి కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని సందర్శించిన, టిఎన్టియుసి నాయకులు

బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి లోని పెండింగ్ సమస్యలు,కార్మికులు, ఎదుర్కొంటున్న రోగాలను తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్..

టీ.మనీ రామ్ సింగ్ టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





**బెల్లంపల్లి ఏప్రిల్ 27(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని పునరుద్ధరించాలని,అవసరమైన అన్ని రకాల వ్యాధులకు సంబంధించి డాక్టర్లను నియమించాలని డిమాండ్ చేస్తూ అనేక పోరాటాలు జరిగాయి.డైరెక్టర్ స్థాయి,సి ఎంఓ స్థాయి అధికారులు సందర్శించిన, సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఆసుపత్రి పరిస్థితి తయారయింది.వేసవికాలంలో ఆసుపత్రిలో నీటి కొరత కారణంగా ఆసుపత్రి సిబ్బంది కాకుండా,రోగులు, కాలనీ వాసులు,తీవ్రమైన మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.గతంలో చెడిపోయిన సబ్ మరి సిబుల్, మోటారు చెడిపోయినప్పటికీ తాత్కాలిక మరమ్మతులు చేసి నడిపిస్తున్నారుతప్ప నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడంలో ఆసుపత్రి యజమాన్యం పూర్తిగా విఫలం అయింది.ఇట్టి విషయాన్ని కార్మిక బాట సందర్భంగా ఆసుపత్రి సూపరిటెండెంట్, దృష్టికి,తీసుకెళ్లగా త్వరలో కొత్త మోటర్ బిగించి శాశ్వతంగా మంచినీటి సమస్యను తొలగిస్తామని,అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.డిజిటల్ ఎక్రే మిషను కూడా చెడిపోవడం జరిగింది.వివిధ సమస్యలతో వస్తున్న రోగులకు కొన్ని జబ్బులకు ఎక్రే తీసి రోగనిర్ధారణ చేయాల్సిన అవసరం ఉంటుంది. అటువంటి ఎక్రే మిషిన్ చెడిపోయినప్పటికీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు.ఈ సమస్యను కూడా సూపరిండెంట్ దృష్టికి తీసుకెళ్లి చర్చించడం జరిగింది.అలాగే కార్మిక బాట సందర్భంగా కార్మికులతో చర్చిస్తున్న సందర్భంగా ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి కార్మికులు మెడికల్ బోర్డు కు సంబంధించి తమ పలుమార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో పెడుతూ మాకు మెడికల్ గాని,ఫిట్ గాని ఇవ్వకుండా నాన్చుతూ మమ్మల్ని తీవ్రమైన మనోవేదనకు గురి చేస్తున్నారని కార్మిక బాట నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.అలాగే ఆసుపత్రిలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు గృహ వసతి,క్వాటర్,లేకపోవడంతో,మితిమీరిన అద్దె చెల్లిస్తూ కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక నష్టానికి గురవుతున్నాయి,స్టేషన్ రోడ్డు కాలనీలో కార్మికేతరులు,వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేతలు వారి అనుయాయులు,దర్జాగా అక్రమించుకొని కాపురాలు చేస్తుండగా,హక్కుదారులైన సింగరేణి కార్మికులు కాంట్రాక్టు కార్మికులు మాత్రం ప్రైవేటు ఇండ్లు అద్దెలు కట్టలేక అదనపు భారాన్ని మోయాల్సి వస్తుంది. ఇటువంటి పలు విషయాలను కార్మిక బాట సందర్భంగా సోమవారం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ దృష్టికి తీసుకువచ్చి చర్చించి సత్వరమే ఈ విషయాలపై స్పందించి పుష్కారానికి చొరవ చూపాలని సిఎంఓ,సూపర్ ఇంటెండెంట్,జిఎం,ను డిమాండ్ చేయడం జరిగింది.ఈ విషయమై సీఎం ఓ స్థానిక జిఎం,మెడికల్ సూపరింటెండెంట్ సత్వరమే స్పందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టి.మణి రామ్ సింగ్ టీ ఎన్ టీ యూ సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అలాగే,బొల్లు మల్లయ్య,గజ్జి దర్గయ్య, గైని తిరుపతి,కొత్తూరి నారాయణ,జీ.కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## ఉపాధి హామీ పనిలో ఫేస్ యాప్ పై అధికారుల అతి ఉత్సాహం

పనికి వచ్చిన కూలీలను వెనక్కి పంపితే జిల్లా వ్యాప్త ఉద్యమం....

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం..



**దేవనకొండ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫేస్ యాప్ నిబంధన పై జిల్లా వ్యాప్తంగా అధికారులు అత్యుత్సాహం చూపుతున్నారని తద్వారా కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పనికి వచ్చిన కూలీలను వెనక్కి పంపితే జిల్లా వ్యాప్తంగా ఆందోళనతో పాటు కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ హెచ్చరించారు.... సోమవారం నాడు దేవనకొండ మండల కేంద్రంలోని సిఎల్ఆర్సి భవన్ లో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే గణనీయంగా పని దినాలు పడిపోయాయని ఒకవైపు ఉపాధి హామీ పని దినాలు పెంచాలని చెబుతూనే గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ అధికారుల నిర్వాకం వలన కూలీల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆయన విమర్శించారు వ్యవసాయ కార్మిక సంఘ పోరాటాల నేపథ్యంలో గ్రామీణ ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ గారు స్వయంగా ఫేస్ యాప్ అంత ముఖ్యం కాదని, అవసరమైనప్పుడు మరియు ఫోన్లో సరైన సిగ్నల్ అందుబాటులో లేనప్పుడు మాన్యువల్ గా హాజరు వేసుకుని తదనంతరం సిబ్బంది దానిని ఆన్లైన్లో నమోదు చేయాలని స్పష్టంగా రాష్ట్ర కమిషనర్ నుండి ఆదేశాలన్న ఉన్నతాధికారుల మాటలు కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు రెండు పూటలా ఫేస్ యాప్ ను వినియోగించి హాజరు వేయాలన్న నిబంధన లేదనే డైరెక్టర్ చెప్తున్నా కొంతమంది అధికారుల వలన కూలీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు పని ప్రదేశాల నుండి కూలీలను వెనుక పంపించిన,పని లేదని చెప్పిన వ్యవసాయ కార్మిక సంఘం విస్తృతమైన పోరాటాలకు సిద్ధమవుతుందని ఇది అధికారులు గమనించాలని కోరారు ఇప్పటికే పోరాడి సాధించుకున్న అనేకమైన సౌకర్యాలు ప్రభుత్వాల వైఖరి వలన కూలీలు కోల్పోయారని పేర్కొన్నారు పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాల కల్పన కొరకు స్థానిక అధికారులు కృషి చేయాలని, సమ్మర్ అలవెన్స్, రవాణా చార్జీలు కూలీలకు ఇవ్వాలని మంచినీరు, మెడికల్ కిట్లు పని ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని విపరీతమైన ఎండల నేపథ్యంలో మజ్జిగ సరఫరా కుఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు గ్రామీణ ఉపాధి హామీలో ఇప్పటికే అక్కడక్కడ యంత్రాలతో పనిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని దీని సరిచేయడానికి ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. యంత్రాలతో పని ద్వారా కొంతమంది అధికారులు ఆదాయాన్ని రుచి మరిగారని విమర్శించారు గ్రామీణ ఉపాధి హామీలో అవినీతి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న తిక్కన్న బాలకృష్ణ సహాయ కార్యదర్శులు నాగన్న రామాంజనేయులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## పెట్రోల్ బంకులు యజమానులు నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** పెట్రోల్ బంక్ యజమానులు నియమాలు ఉల్లంఘించిన వారిపై బంకు లైసెన్సను తక్షణమే సస్పెండ్ చేయడం జరుగుతుందని అన్నారు.నందికొట్కూరు పట్టణంలో పెట్రోల్,డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని అధికారులు తెలిపారు.పుకార్లు నమ్మి ఎక్కువగా కొనుగోలు చేసి కృత్రిమ కొరతకు కారణం కావొద్దని వారు పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజలకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని,పెట్రోల్ బంకుల యజమానులు,ఆయిల్ కంపెనీలతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని పౌరసరఫరాల శాఖకు ఆదేశించారు.నందికొట్కూరు పట్టణంలో బంకుల్లో తనిఖీలు ముమ్మరం చేశామని,నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దుతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ,సివిల్ సప్లయ్ అధికారులు పేర్కొన్నారు.స్టాక్ విషయంలో సమస్యలు ఉంటే డీలర్లు 1967 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.పెట్రోల్ బంకుల యజమానులు,డీలర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించింది.నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్ రద్దుతో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది అని వారు తెలిపారు.కాకినాడ,కడప,అనంతపురం నుంచి రీఫిల్లింగ్ నిరంతరం జరుగుతోంది అని వారు తెలిపారు.ప్రజలు ఆందోళన చెంది క్యూలు కట్టాల్సిన అవసరం లేదు.అవసరమైన మేరకే ఇంధనం తీసుకోవాలి.ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మినా,తూకాల్లో మోసం చేసినా లైసెన్స్ రద్దు చేస్తాం అని అన్నారు,ప్రజలు నేరుగా స్టాక్ విషయంలో సమస్యలు ఉన్న డీలర్లు,బ్లాక్ మార్కెట్ సమాచారం ఉన్న ప్రజలు 1967 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీ.ఐ,ఎస్.ఐ చంద్రశేఖర్,తహసీల్దార్ శ్రీనివాసులు,తదితరులు అధికారులు పాల్గొన్నారు.

## శానిటేషన్ వాటర్ ప్లాంట్ యూనిట్ పరిశీలించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని నరసరావుపేట రోడ్డు మరియు నూజెండ్ల రోడ్డులో సూయజ్ శానిటేషన్ వాటర్ ప్లాంట్ నిర్మాణ పనులను ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు పరిశీలించారు.ప్లాంట్ నిర్మాణ నాణ్యతను మరియు పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జీవీ మాట్లాడుతూ.. పట్టణ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా మురుగునీటి శుద్ధి ఎంతో కీలకమని, ఈ ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా, ఆధునిక సాంకేతికతతో ప్లాంట్‌ను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ కె .శివ రామ ప్రసాద్ , పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు సామాజిక శాపం...!

18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేసుకోవాలి
వెల్మకన్నె జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 'బేటీ బచావో - బేటీ పడావో ' అవగాహన సదస్సు





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ గట్టుప్పల్ మండలం ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 'బాల్య వివాహాల నిర్మూలన'పై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చదువు ప్రాముఖ్యతపై వక్తలు స్పష్టమైన అవగాహన కల్పించారు..చదవాలి..ఎదగాలి : బాలికలందరూ ఉన్నత చదువులు చదివి సమాజంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని, అప్పుడే 'బేటీ బచావో - బేటీ పడావో' లక్ష్యం నెరవేరుతుందని వక్తలు ఆకాంక్షించారు..ప్రతి ఒక్కరూ చదువుపైనే దృష్టి సారించి ఆర్థికంగా స్థిరపడాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో మోటివేషన్ క్లాస్ తీసుకున్న రాఘవేంద్ర సార్ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. చదువు మనిషి జీవితాన్ని ఎలా మారుస్తుందో ఉదాహరణలతో వివరించారు,ఈ కార్యక్రమంలో వెల్మకన్నె గ్రామ ఉప సర్పంచ్ మహేష్, అంగన్‌వాడీ టీచర్లు పి. సంతోష, బి. వనజ, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా 'సంఘటన్ సృజన అభియాన్'...!

కార్యకర్తలే పార్టీకి ప్రాణం : పున్న కైలాష్ నేత










**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ హైదరాబాద్ ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేసేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సంఘటన్ సృజన అభియాన్' కార్యక్రమం విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు(డిసిసి)పున్న కైలాష్ నేత పిలుపునిచ్చారు..సోమవారం నాడు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సంఘటన్ సృజన అభియాన్' సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత నిర్మాణం, రాబోయే కార్యక్రమాలపై రాష్ట్ర నాయకత్వంతో చర్చించారు..క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం : గ్రామీణ స్థాయి నుంచి బూత్ లెవల్ వరకు పార్టీ కమిటీలను పటిష్టం చేయడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని కైలాష్ నేత పేర్కొన్నారు,మీడియాతో పున్న కైలాష్ నేత మాటల్లో.."కాంగ్రెస్ పార్టీ అంటే కేవలం నాయకులు కాదు, క్రమశిక్షణ గల లక్షలాది మంది కార్యకర్తల సైన్యం..'సంఘటన్ సృజన అభియాన్' ద్వారా పాత, కొత్త కార్యకర్తల కలయికతో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతాం..నల్లగొండ జిల్లా ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత ఉధృతంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తుంది.."ఈ సమీక్షా సమావేశంలో టీపీసీసీ ముఖ్య నాయకులు, వివిధ జిల్లాల అధ్యక్షులు మరియు పార్టీ కీలక ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధిలో సర్పంచుల పాత్రపై అవగాహన సదస్సు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్);** "గ్రామీణ అభివృద్ధిలో సర్పంచుల పాత్ర" అనే అంశంపై ఒక్కరోజు అవగాహన సదస్సును తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణం మరియు దోమకొండ ఫోర్ట్ విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా 28-04-2026 నాడు దోమకొండ కోటలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ, బీబీపేట్, భిక్కనూర్, పాలవంచ, రాజంపేట ఐదు మండల సర్పంచులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ టి. యాదగిరిరావు హాజరుకానున్నారు. అలాగే కామారెడ్డి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సి.హెచ్. మధుమోహన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి విశిష్ట అతిథులుగా పాల్గొననున్నారు. సదస్సు నిర్వహణకు తెలంగాణ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సి.హెచ్. ఆంజనేయులు (డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్) కన్వీనర్‌గా



వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ఎన్ఐఆర్డీ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వి. రవిబాబు, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొననున్నారు. ఈ విషయాన్ని సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్, దోమకొండ ఫోర్ట్ విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ జనరల్ మేనేజర్ బాబ్జి జలాడి, డాక్టర్ ఎస్. నారాయణ గుప్తా, డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు.

# సన్నబడాలని ఉందా? ఈ సంప్రదాయ పిండితో బరువు తగ్గడం ఎంత ఈజీనో



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్‌ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది.

**అధిక ప్రొటీన్:**

సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం.

**ఫైబర్ పుష్కలం:**

సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది.

**జీవక్రియను పెంచుతుంది:**

ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**

సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**శరీర శుద్ధికి సాయం:**

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**తక్కువ క్యాలరీలతో శక్తి:**

అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం.

**బరువు తగ్గడానికి సత్తును ఐదు మార్గాల్లో తినవచ్చు:**

**సత్తు పానీయం:**

రెండు చెంచాల సత్తును ఒక గ్లాసు నీరు, చిటికెడు ఉప్పు, నిమ్మరసం కలుపాలి. ఈ పానీయం తక్కువ క్యాలరీలతో, ప్రొటీన్‌తో నిండి ఉంటుంది, గంటల తరబడి కడుపు నిండుగా ఉంచుతుంది. ఉదయం దీనిని తాగడం వల్ల జీవక్రియ నియంత్రణలో ఉంటుంది, రోజు మొత్తం ఆకలి తగ్గుతుంది.

**సత్తు మజ్జిగ:**

సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటి లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటి లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది.

**సత్తు లడ్డూ:**

**సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం.**

**సత్తు చిల్లా:**

సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్‌కేక్‌లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

# హెల్మెట్ వినియోగంపై కాకినాడ జిల్లా పోలీసులు పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు





**కాకినాడ, ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఎస్పీ జి బిందుమాధవ్ ఆదేశాల మేరకు హెల్మెట్ వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పది ముఖ్య కేంద్రాల్లో ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు.రహదారి భద్రత ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్,వాహన ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని,జరిమానాల భయంతో కాకుండా స్వీయ రక్షణ కోసమే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.జిల్లాను ప్రమాద రహితంగా మార్చేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.కాకినాడలోని కల్పన సెంటర్,బాలాజీ చెరువు సెంటర్,టౌన్ హాల్ జంక్షన్,సర్పవరం జంక్షన్, కరణం గారి జంక్షన్,వలసపాకల సెంటర్, పిఠాపురం ఉప్పాడ బస్టాండ్,సామర్లకోట,పెద్దాపురం వేములవారి సెంటర్,కోరింగ మల్లవరం చెక్‌పోస్ట్ వద్ద ఈ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడంతో పాటు మైనర్ డ్రైవింగ్ నిషేధం,మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని హెచ్చరించారు.మోడిఫైడ్ సైలెన్సర్లు ఉపయోగించి ధ్వని కాలుష్యం సృష్టించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.సరైన నంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరు పరుస్తామని స్పష్టం చేశారు.ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా జిల్లాను ప్రమాద రహితంగా మార్చవచ్చని పోలీసులు పిలుపునిచ్చారు.

# మే 1న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం



**మాచవరం ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** మే 1వ తేదీన మండల కేంద్రమైన మాచవరంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 41వ వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ సోమవారం తెలిపారు. గత 40 సంవత్సరాలుగా ఈ కళ్యాణ వేడుకలు మొక్కపాటి బ్రదర్స్ మరియు గ్రామస్తుల సహకారంతో నిర్వహిస్తున్నారు కళ్యాణం సందర్భంగా పీటల మీద కూర్చునే దంపతులు ఆలయ కమిటీకి తమ పేర్లను అందజేయాలన్నారు. కళ్యాణ వేడుకలు సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు ఏప్రిల్ 30వ తేదీన స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు సహస్రనామార్చన కార్యక్రమం ఆలయ పూజారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామన్నారు ఈ కళ్యాణ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని దేవస్థాన కమిటీ కోరారు

# వరి కోత మిషన్లకు కూపన్ల ద్వారా డీజిల్ పంపిణీ- తహసీల్దార్ కుశరాజు,ఎంపీడీఓ రామరాజు వర్మ

-రైతులు ఎవరు ఆందోళన చెందవద్దన్న అధికారులు



**ఏలేశ్వరం,ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో పెట్రోల్ కొరత రోజురోజుకు అధికమవుతున్న నేపథ్యంలో వాహనదారులు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్నారు.ఈ పరిస్థితిని నియంత్రించేందుకు స్థానిక ఎమ్మార్వో కుశరాజు,ఎంపీడీవో రామరాజు వర్మ,పోలీస్ శాఖ సిబ్బంది కలిసి పెట్రోల్ బంకుల వద్ద ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నియోజకవర్గంలో పెట్రోల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని స్పష్టం చేశారు.అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవడం వల్ల అనవసరమైన గందరగోళం ఏర్పడుతోందని వారు సూచించారు.ముఖ్యంగా రైతులకు హార్వెస్టింగ్,వరి కోత పనులకు అవసరమైన డీజిల్‌ను ప్రతి రైతుకు అందించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ప్రజలు పెట్రోల్,డీజిల్ కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు.

# బిజెపి అధ్యక్షులు శశి కుమార్ ను ఘనంగా సన్మానించిన ఆర్యవైశ్యులు



**మాచవరం ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ ను మాచవరం ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. కొత్తపాలెం గ్రామంలో గంగా పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి వారి కళ్యాణం సందర్భంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలకు ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాచవరంలో ఆయన కలిసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాచవరం వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు కొత్త రామదాసు మొదటి శ్రీనివాసరావు గుండా వెంకటేశ్వర్లు బూరెల ఏడుకొండలు సూర్య నాగేశ్వరరావు చిట్టిపోలు రమేష్ గుండా వెంకటేశ్వర్లు చిట్టిప్రోలు శ్రీనివాసరావు చింత సాంబయ్య బూరెల చంద్రశేఖర్ ఇంకా పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను ప్రారంభించిన బిజెపి అధ్యక్షులు శశి కుమార్





**మాచవరం ఏప్రిల్ 27 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం కొత్తపాలెం గ్రామంలో గంగా పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి వారి 21వ వార్షిక కళ్యాణ మహోత్సవ వేడుకలు భాగంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపాలెం దేవస్థానం మరియు క్రీడా కమిటీ ఏలూరు శశి కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ముందుగా ఎడ్లజతలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఈ పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా అధ్యక్షులు శశి కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులందరూ కలిసి 20 సంవత్సరాలకు పైగా ఈ కళ్యాణ వేడుకలు నిర్వహిస్తూ ఎడ్ల పోటీలను కూడా నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో కొత్తపాలెం దేవస్థాన కమిటీ సభ్యులు బిజెపి మరియు టిడిపి నాయకులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు